ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	ఏజంట్ ద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్ •
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

నమ్మకమైన
పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
ఫోన్ నెం. 704
శ్రీవిజయరైస్ కంపెనీ గవర్నరుపేట విజయవాడ-2

సంపుటి 3 : : సంచిక 218 | విజయవాడ, ఫిబ్రవరి 9, 1963 శనివారం | 6 పేజీలు : : 7 నయాపైసలు

ఇరాక్ ప్రధాని జనరల్ కాశిం హత్య

జాతీయ విప్లవ సమితి ప్రభుత్వాన్ని హస్తగతం చేసికొన్నట్టు బాగ్దాద్ రేడియో ప్రకటన

తిరుగుబాటు ఉద్యమానికి విద్యార్థుల అండదండలు

బాగ్దాద్, ఫిబ్రవరి 8—

ఇరాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు తిరుగుబాటు జరిగిందని, ఆతిరుగుబాటులో ప్రధాని జనరల్ కాశిమ్ హత్య చేయబడినారని బాగ్దాద్ రేడియో వెల్లడించింది.

"ఇరాక్ జాతీయ విప్లవ సమితి" నేషనల్ గార్డు సర్వ సేనానిగా కర్నల్ అబ్దుల్ కరీమ్ మస్తాఫాను నియమించినట్టు అమ్మాన్ రేడియో తెలియజేసిందని కయిరోలో మధ్రాత్య వార్తాసంస్థ ప్రకటించింది.

ఇరాక్ ప్రధాని జనరల్ కరీమ్ కాశిమ్ నివాస గృహం ధ్వంసం చేయబడినట్టు బాగ్దాద్ రేడియో నేడు తెలియజేసింది.

దేశంలో నేటి ప్రాతఃకాలం నుంచి అసాధారణ పరిస్థితి ఏర్పడింది. ఇరాక్‌లో తిరుగుబాటు జరిగినట్టు నిశ్చయించబడుతున్నది.

బాగ్దాద్ రేడియో అప్పటివరకు ప్రసారం చేస్తున్న అరబ్ జాతీయ గీతాలను ఆపివేసి ఈ పరిణామాలను ప్రసారం చేసింది.

బాగ్దాద్‌కు 50 మైళ్ళ దక్షిణ దిశగావున్న హబ్బానియా వైమానిక కేంద్రాన్ని కాశిమ్ వ్యతిరేకులు స్వాధీనపరచుకొన్నారని ఆ రేడియో తెలియజేసింది

"ఇరాక్ జాతీయ విప్లవ సమితి" ప్రభుత్వాన్ని స్వాధీన పరచుకొన్నదని కూడా రేడియో వెల్లడించింది

తిరుగుబాటుదారులకు విద్యార్థుల సమర్థన

తిరుగుబాటు ఉద్యమాన్ని తాము బలపరుస్తున్నామని ఇరాక్ విద్యార్థుల జాతీయ సమాఖ్య ఒక ప్రకటన చేసిందని కూడా రేడియో పేర్కొన్నది.

[మిగతా 8 వ కాలంలో]

ఆరు అలీన రాజ్యాల ద్వితీయ సమావేశం

కొలంబో సూచనలపట్ల చైనా వైఖరివల్ల జరగవలసివున్నట్టు సిహనౌక్ సూచన

కలకత్తా, ఫిబ్రవరి 8—

కొలంబో ప్రతిపాదనలను చైనా పూర్తిగా ఆమోదించని పక్షంలో తరువాత తీసుకొనవలసిన చర్యను గురించి చర్చించడానికి ఆరు అలీన రాజ్యాలు తిరిగి సమావేశం కావలసి వుందని తాను భావిస్తున్నానని కంబోడియా అధినేత ప్రిన్స్ సిహనౌక్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ సిహనౌక్ ఇండియాలో 15 రోజుల పర్యటనను ముగించుకొని మండలే మీదుగా చైనాకు బయలుదేరి వెళ్ళారు. వెళ్ళే ముందు డమ్ డమ్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, తాను పెకింగ్‌ను సందర్శించినప్పుడు చైనీస్ నాయకులు కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడానికి కృషి చేయగలనని చెప్పారు.

ఆరు అలీన రాజ్యాలు ఇండియా చైనాల మధ్య సన్నిహితత్వ సాధనకు తమ ప్రయత్నాలను కొనసాగింప గలవని ఆయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ మిస్ పద్మజా నాయుడు, పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి శ్రీ కె. ఎన్. దాస్ గుప్తా ప్రభృతులు ప్రిన్స్ సిహనౌక్‌కు, ఆయన పత్నికి విమానాశ్రయంలో వీడ్కోలు ఇచ్చారు.

క్యూబాతో రష్యా వాణిజ్యం ఒప్పందం

మాస్కో, ఫిబ్రవరి 8—క్యూబాకు 1963 లో సులభ షరతులపై దీర్ఘకాలిక ఋణం మంజూరు చేయాలని సోవియెట్ ప్రభుత్వం నిర్ణయించినట్టు టాస్ వార్తా సంస్థ నిన్న తెలియజేసింది.

సోవియెట్ - క్యూబన్ వాణిజ్య సంప్రతింపులలో ఈ మేరకు ఒక ఒప్పందం కుదిరిందని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

రష్యా, క్యూబాకు పెట్రోల్, ఎరువులు, వత్తి, యంత్ర పరికరాలు, గోధుమలు, సరఫరా చేస్తుంది. క్యూబా రష్యాకు పంచదార, పొగాకు మొదలైన వస్తువులు ఎగుమతులు చేస్తుంది.

లోకంతీరు

"చూడు! పోన్‌లో మాటాడుతూ కూడా ఎంత వినయం!"
"అవతల ప్రక్క వాళ్ళు ఆఫీసర్ కాబోలు!"

బంగారం నిల్వలు

ప్రకటించే గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— ఆభరణాల రూపంలోలేని బంగారం నిల్వలను ప్రకటించే గడువును ఫిబ్రవరి 28 వ తేదీ వరకు పొడిగించినట్టు నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

ఇదివరకటి ప్రకటన రీత్యా నేటితోనే గడువు ముగియవలసివుంది.

ఫిబ్రవరి ఎనిమిది లోపల బంగారం నిల్వలను ప్రకటించడానికి అనేక యిబ్బందులు వున్నందువల్ల గడువును పెంచాలని వివిధ సంస్థల వ్యక్తులు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ప్రభుత్వం ఈ కార్యను తీసుకొన్నది.

"ఇండియా, గ్రీస్ సంబంధాలు సన్నిహితం కావాలి"

గ్రీస్ రాజు పాల్ ఆకాంక్ష

బొంబాయి, ఫిబ్రవరి 8— ఇండియా, గ్రీస్ సంబంధాలు సన్నిహితం కావాలని గ్రీస్ రాజు పాల్ నిన్న యిక్కడ తన గౌరవార్థం బొంబాయి గవర్నర్ చేసిన విందులో ప్రసంగిస్తూ ఆకాంక్ష వెలిబుచ్చారు. తన పర్యటనలో ఎన్నో విషయాలను తెలుసుకొన్నవని శ్రీ పాల్ ఆ సందర్భంలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఇండియాలో ఇంకా చూడవలసినవి, తెలుసుకోవలసినవి యెన్నో కలవని ఆయన అన్నారు ఇండియా శక్తివంతం కావడానికి ఇక్కడ ప్రజలు చేసే కృషి పలప్రదం కావాలని గ్రీస్ ప్రజలు అభిలషిస్తున్నారని శ్రీ పాల్ అన్నారు.

ఇండియా, గ్రీస్ దేశాలు ఒకరి కొకరు కొత్తకాదని అంతకు ముందు గ్రీస్ రాజదంపతులకు స్వాగతం చెబుతూ బొంబాయి గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అన్నారు. మానవ నాగరికత అభివృద్ధికి గ్రీస్ చేసిన కృషిని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ శ్లాఘించారు.

అనంతరం రాజు పాల్ గౌరవార్థం, శ్రీ యోగేంద్ర దేశాయ్ బృందం నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.



గ్రీస్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఇ. ఏ. టాసిజా మొన్న న్యూఢిల్లీలో అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయ్ షాను కలుసుకున్నప్పటి చిత్రం

స్వార్థం కంటె స్వదేశం ముఖ్యం

బంగారం బాండ్లలో మదుపు పెట్టండి

బొంబాయిలో గ్రీస్ రాజు పాల్

హాఫ్‌కిన్ ఇన్‌స్టిట్యూట్ సందర్శన

బొంబాయి, ఫిబ్రవరి 8 — గ్రీస్ రాజు పాల్ నిన్న సాయంత్రం ఇక్కడ హాఫ్‌కిన్ ఇన్‌స్టిట్యూట్ సందర్శించారు.

పాదునుంచి గరళం వింటే వద్దతిని ఆయన ఇక్కడే తిలకించారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌లోని పాదుల కేంద్రాన్నికూడా ఆయన చూచారు. ఇన్‌స్టిట్యూట్‌లో వివిధ విభాగాలను డైరెక్టర్ హెచ్. ఐ ఖాలా, రాజుకు చూపారు.

శ్రీ పాల్ కార్యక్రమం ప్రకారం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించవలసి వున్నది. అయితే, ఆయన ఆ కార్యక్రమం రద్దు చేసుకొని. హాఫ్‌కిన్స్ ఇన్‌స్టిట్యూట్ సందర్శించారు.

రాణి ఫ్రెడెరికా, రాకుమారి ఇరెనె వికలాంగుల వర్క్‌షాప్‌ను సందర్శించారు.

అంగోలాకు పోంటే రాక

కారిస్సా, ఫిబ్రవరి 7—కటాంగా నాయకుడు మోయిజ్ అంగోలా వెళ్ళినట్టు నిన్న రాత్రి ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

మొన్న రాత్రి అతడు విమానంలో కాంగో సరిహద్దులోని లెప్పోల్డ్ విల్లెకు వెళ్ళారు. ఇది అంగోలాలో వున్నది.

మొన్న ఉదయం అతడు ఎలిజబెత్ విల్లెలో పత్రికలవారితో మాట్లాడుతూ కర్ఫ్ వైర్యంకోసం తాను పోర్చుగీసు వారితో చర్చిస్తున్నట్టు చెప్పారు.

మరి మోయిజ్ అంగోలా ఎందుకు వెళ్ళారో తెలియదు. బహుశా వైద్య చికిత్స కోసం పోర్చుగీసు సమ్యాక్కో, లేక యూరోపుకో వెళ్ళడానికి అతడు అంగోలా చేరుకుని వుంటాడని భావించబడుతున్నది.

కాశ్మీర్‌పై తృతీయ ఘట్టం చర్చల ప్రారంభం

ఇండియా ప్రణాళికపట్ల పాక్ ప్రతినిధివర్గం ఆసక్తి చూపుతున్నట్టు కరాచీవర్గాల వెల్లడి

కరాచీ, ఫిబ్రవరి 8—

కాశ్మీర్‌పై, తదితర సమస్యలపై ఇండియా, పాకిస్తాన్ మంత్రుల మధ్య ప్రధానమైన తృతీయ ఘట్టం చర్చలు నేటి ఉదయం ఇక్కడ స్టేట్ బ్యాంకి భవనంలో ప్రారంభమైనాయి.

కాశ్మీర్ వివాదానికి "రాజకీయ పరిష్కార మార్గం"గా కాశ్మీర్ విభజనను సూచించే ఇండియా ప్రణాళిక వివరాలను తెలుసుకొనడానికి పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఆసక్తి చూపుతున్నట్టు పాకిస్తాన్ వర్గాలు నేడు వెల్లడించాయి.

ఈ చర్చలలో పాల్గొంటున్న భారత వున్న దార్స్ ప్రాంతాన్ని పాకిస్తాన్ కోల్పోతుట్టో పత్రికల వారితో మాట్లాడుతూ చర్చ ప్రతినిధివర్గానికి రైల్వేలమంత్రి సర్దార్ స్వర్ణసింగ్, పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ జెడ్. ఏ. భుట్టో నాయకత్వం వహిస్తున్నారు.

ఈ సంభాషణలు ప్రారంభం కావడానికి ముందు సర్దార్ స్వర్ణసింగ్ ఇక్కడ శ్రీ మహమ్మద్ అలీతిన్నామజార్‌పై పుష్పగుచ్ఛాన్ని వుంచారు. అటుపిమ్మట ఆయన మర్యాదార్థం పాకిస్తాన్ విదేశాంగ మంత్రివి కలుసుకొన్నారు.

కాశ్మీర్ విభజనకై ఇండియా సూచించినట్టు చెబుతున్న ప్రణాళిక వివరాల కొనం పాకిస్తాన్ ప్రతినిధివర్గం వేచి చూస్తున్నట్టు పాకిస్తాన్ వర్గాలు వెల్లడించాయి

ఢిల్లీలో ద్వితీయ ఘట్టం చర్చలు ముగిసే ముందు తమ "అస్పష్టమైన" ప్రతిపాదనల గురించి ఇండియా ప్రతినిధులు ప్రస్తావించారని, నేటి చర్చలలో వాటిని గురించి భారత ప్రతినిధులు స్పష్టంగా తెలియజేయగలరని భావిస్తున్నారని ఈ వర్గాలు పేర్కొన్నాయి.

ఇండియా ప్రణాళికను ఇంతవరకు అధికారపూర్వకంగా ఎవ్వరు దృవపరచలేదు

ఈ పథకాన్ని గురించి పాకిస్తాన్ వర్గాలు తెలియజేస్తున్న అంశాలు ఇవి :

1. పాకిస్తాన్‌కు యూరి, రాజౌరి, కార్గిల్ జిల్లాలు, టిత్వాల్, హుంజా అటవీ ప్రాంతాలు లభిస్తాయి.

2. పూంచ్‌ములాతోపాటు కిషన్ గంగా, వూలర్ సరస్సులుకూడా పాకిస్తాన్‌కు దక్కుతాయి.

ఈ ప్రణాళిక ప్రకారం జీలం, చీనాబ్ నదులపై అధికారం పాకిస్తానుకుఅభిస్తుందని, ప్రస్తుతం నీరుపయోగంగా వున్న టిత్వాల్, హుంజా అటవీ సంపదను సద్వినియోగం చేసుకొనడానికి కూడా అవకాశం కలుగుతుందని ఈ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

అందుకు బదులుగా ఉత్తరపు పైపున

విస్తృత సమావేశం ముగిసిన తర్వాత

కాశ్మీర్ విభజన ప్రణాళిక ఏదైనా కొన్ని షరతులకు లోబడి మాత్రమే పాకిస్తాన్‌కు ఆమోదయోగ్యం కాగలదని ఈ వర్గాలు వివరిస్తున్నాయి. వారు సూచిస్తున్న షరతులు యివి :

1. జమ్ము - కాశ్మీర్ రాష్ట్ర జనాభా నిష్పత్తిని లెక్కలోకి తీసికొనాలి.

2. పాకిస్తాన్ రక్షణ, ఆర్థిక ప్రయోజనాలను లెక్కలోకి తీసికోవాలి. అంతే కాకుండా, అది కాశ్మీరీలకు ఆమోదయోగ్యం కావాలి.

ఇండో పాకిస్తాన్ మంత్రుల విస్తృత సమావేశం ముగిసిన వెంటనే కాశ్మీర్ పరిష్కారానికి సంబంధించిన అంశాలపై ఉభయ దేశాలకు చెందిన 13 మంది సభ్యులు పరిశీలన ప్రారంభించారు.

విస్తృత సమావేశం జరగడానికి ముందు ఉభయ ప్రతినిధి వర్గాల నాయకులు సర్దార్ స్వర్ణసింగ్, భుట్టోలు ఈ సమావేశం కార్యక్రమాన్ని గురించి చర్చించారు.

నేటి ఉదయం, సాయంత్రం జరిగే సమావేశాలలో జరిగే చర్చలలో ఈ అంశాన్ను గురించి ఉభయదేశాల నిపుణులు పూర్తిగా అర్థం చేసుకొనగలరని అనుకొంటున్నారు.

ఈ చర్చలపై ఉభయదేశాల మంత్రుల సమావేశం ఆధారపడివుంది

[మిగతా 8 వ పేజీలో]

సర్దార్ స్వర్ణసింగ్ కరాచీ ఆగమనం

కరాచీ, ఫిబ్రవరి 8—కాశ్మీర్, తదితర సమస్యలపై నేడిక్కడ ప్రారంభం కానున్న ఇండో-పాకిస్తాన్ మంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఇండియా ప్రతినిధి వర్గం నాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ఢిల్లీ సంభాషణలు ముగిసేనరికి చర్చిస్తున్న అంశం నుంచి కరాచీ సంభాషణలు ప్రారంభం కాగలవని సర్దార్ స్వర్ణసింగ్ పత్రికల వారితో చెప్పారు.

యూరప్, ఉత్తర అమెరికా విభజన జరిగితే...

సర్వనాశం తప్పదని కెనెడీ హెచ్చరిక

బ్రస్సెల్స్ చర్చలు విఫలం కావడంపట్ల ఆందోళన

వాషింగ్టన్, ఫిబ్రవరి 8—

ఉత్తర అమెరికా, యూరప్‌లు విడిపోవడం జరిగితే అది సర్వనాశనమే కాగలదని ప్రెసిడెంట్ కెనెడీ నిన్న ఇక్కడ హెచ్చరించారు.

సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరికను, "నాటో" సమష్టి అణ్వాయుధ దళంలో ప్రాన్సు భాగస్వామ్యాన్ని వ్యతిరేకిస్తూ ప్రెసిడెంట్ డిగోల్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ సభ్యత్వాన్ని పొందలేక పోయినందుకు అమెరికా ఆందోళన చెందుతున్నదని ఆయన అన్నారు. ఆర్థికవృద్ధి చెందుతున్న యూరప్‌లో బ్రిటన్ సభ్యురాలు కావాలని తాము వాంఛిస్తున్నట్టు ఆయన అన్నారు.

నాటోకు తాను సలహాదారుడని కాదని ప్రెసిడెంట్ డిగోల్ చేసిన ప్రకటనను గురించి వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

యూరప్‌ను, అట్లాంటిక్ రాజ్యాలను సన్నిహితంగా వుండడమే నాటో లక్ష్యమని తాము అభిప్రాయపడుతున్నామని ఆయన అన్నారు.

"యూరోపియన్ రాజ్యాలు, మేము కలసి వుండగలమా లేక సోవియెట్ యూనియన్ వినియోగించుకొనడానికి తగినంతగామామధ్య విభేదాలు ఉత్పన్న మౌతున్నాయా" అన్నదే ప్రస్తుత సమస్య అని ఆయన అన్నారు.

బ్రస్సెల్స్ సంప్రతింపులు విఫలమైనప్పటినుంచి అమెరికా ప్రభుత్వం చేసిన ప్రకటనల కంటె కెనెడీ ప్రకటన చాలా తీవ్రమైనవని పరిశీలకులు భావిస్తున్నారు.

క్యూబాలో రష్యన్ ఆయుధాలు

క్యూబాలో రష్యా మరొకసారి ఆయుధాలను ప్రవేశపెడితే ప్రపంచంలో ఇదివరకు కనీ వినీ ఎరుగని సంక్షోభం ఉత్పన్నం కాగలదని ప్రెసిడెంట్ కెనెడీ హెచ్చరించారు.

క్యూబాలో ఇప్పటికే సోవియట్ సైనిక సామగ్రి, సైనిక సిబ్బంది వుండడం అమెరికాకు ఆందోళన కారిగా వున్నదని, ఆ విషయాన్ని అమెరికా తేలికగా అంచనా వేయజాలదని ఆయన అన్నారు.

క్యూబాలో రాకెట్లులేవని, కాని అక్కడకు రష్యా ఆయుధాలను ఎగుమతి చేయడం లేదని కాని అమెరికా ఋజువు చేయదగ్గదని కూడా ఆయన అన్నారు.

పెద్ద యుద్ధాన్ని ప్రారంభించవలెనని రష్యా కోరుకున్నట్టు తాను భావించడంలేదని కూడా కెనెడీ చెప్పారు.

క్యూబానుంచి రష్యా తన రాకెట్లను ఉపసంహరించుకొన్నతర్వాత అదనంగా అక్కడ ఆయుధాలు లేనప్పటికి, సోవియెట్ సైనిక సిబ్బంది, సామగ్రి ఇంకా అక్కడ వుండడం అమెరికా ఖండానికి తీవ్ర ఆందోళనకరమని ఆయన అన్నారు.

క్యూబానుంచి ఆయుధాల కొనుగోలు

శ్రీ చెడ్జీజగన్‌చే వార్తలఖండన

జార్జిటౌన్, ఫిబ్రవరి 8—క్యూబా ప్రభుత్వంనుంచి తమ ప్రభుత్వం ఆయుధాల కొనుగోలు చేసినట్టు తనకు తెలియదని బ్రిటిష్ గయానా ప్రధాని డాక్టర్ చెడ్జీ జగన్ నిన్న ఇక్కడ చెప్పారు.

తాము సోవియెట్ కూటమినుంచి పొందిన ఆయుధాలను క్యూబా బ్రిటిష్ గయానాకు ఎగుమతి చేస్తున్నట్టు "వాషింగ్టన్ స్టార్"లో నిన్న వచ్చిన వార్తపై ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు.

(4 వ కాలం తరువాయి)

విదేశీయుల ప్రాణాలకు, వారి ఆస్తులకు ఎట్టి ప్రమాదం వాటిల్ల బోదని తిరుగుబాటుదారుల జాతీయ సమితి రేడియో ద్వారా ఒక ప్రకటన చేసింది.

ఉత్తర ఇరాక్‌లో వున్న కిర్కుక్ వైమానిక స్థావరం కూడా విప్లవ ఉద్యమంతో చేరిందని కూడా రేడియో ప్రకటించింది.

ఇరాక్‌లో వున్న విమానాశ్రయాలన్నీ అందియా కాలమానం ప్రకారం నేటి ఉదయం పదకొండు గంటలకు మూసివేయబడినవని మధ్యప్రాచ్య పౌరవిమానయాన కేంద్రం ప్రకటించింది.

దేశంలోని ఉన్నత సైనికోద్యోగులు విచారణకోసం తమకుతాముగా లొంగిపోవాలని 'విప్లవ సైన్యం జాతీయ సమితి'పేరుతో బాగ్దాద్ రేడియో ప్రకటన విడుదలచేసింది.

'విప్లవసమితి' అరబ్ సమైక్యం కోసం కృషిచేస్తుందని ఆ రేడియో ప్రకటించింది. ఆ రేడియో ఈజిప్షియన్ గీతాలను సైనిక సందేశాన్ని ప్రసారం చేసింది.

1963 ఫిబ్రవరి 9 శనివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
మాఘ బహుళ పాడ్యమి
పాడ్యమి : రా॥ 9-17
మఖ : తె॥ 5-58
వర్జ్యం: సా॥ 5-10 నుంచి 6-52 వరకు
* * *
1963 ఫిబ్రవరి 10 ఆదివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
మాఘ బహుళ విదియ
విదియ : రా॥ 10-40
పుష్య : పూర్తి
వర్జ్యం: ప॥ 2-39 నుంచి 4-23 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

అనుచిత చర్య

రోషాన్ని కలిగించగల విధంగానే మోషీ మహాసభ ప్రవర్తించింది. అందువల్లనే దానినుంచి విష్క్రమణకు భారతీయ ప్రతినిధివర్గం నిర్ణయించింది.

ఆఫ్రికా, ఆసియా ఖండాలకు చెందిన 58 రాజ్యాలు ఈ టాంగన్యీకా నగరంలో గతం సోమవారంనుంచి సమావేశ మౌతున్నాయి కయిరో ప్రధాన కార్యస్థానంగా వ్యవహరిస్తున్న ఆఫ్రో - ఆసియన్ రాజ్యాల సంస్థ యాజమాన్యాన ఈ మహాసభ జరుగుతున్నది.

ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, సమైక్యాన్ని సాధించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యాలు. ఇదివరలో రెండుసార్లు. మొదటిసారి కయిరోలో, రెండవసారి కోనాక్రీ(గినీ)లో— ఆఫ్రో-ఆసియన్ మహాసభలు జరిగాయి.

గతంసారి ఈ మహాసభ కోనాక్రీలో జరిగినప్పుడు ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల సమైక్యానికి వాటికి చెందిన ఒక రాజ్యం ప్రమాదం సంఘటింపజేసిన పరిస్థితి లేదు. ఇండియా సరిహద్దులపై చైనా దండయాత్ర కారణంగా ఆ ప్రమాదమిప్పుడు యేర్పడింది. దీన్ని గురించి చర్చించడానికి, తీర్మానించడానికి సంకోచించడం తగునా? అయినా, మోషీ మహాసభ ఇంతే చేసింది.

ఈ మహాసభలో ఇండియా, చైనాల సరిహద్దు వివాదం ప్రసక్తి అసలు రాకపోలేదు. పాకిస్తాన్ ప్రతినిధి దీని ప్రసక్తిని తీసుకురావడమే కాక, అనవసరంగా నోరు పారవేసుకొన్నాడు మరొక వివాదాస్పద విషయంపై కూడా—కాశ్మీర్ సమస్యపై కూడా—దాని పరిష్కారానికై ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నవనే సంకోచమైనా లేకుండా అతడు ఇండియాను దుయ్యబట్టడం జరిగింది.

ఇంత జరిగిన పిమ్మట ఇండియా, చైనాల సరిహద్దు వివాద పరిష్కారానికై సంభాషణలు ప్రారంభం కావడానికి వీలుగా కొలంబో రాజ్యాలు (ఇవి ఆఫ్రో - ఆసియన్ రాజ్యాలే) చేసిన ప్రతిపాదనలను చైనా పూర్తిగా ఆమోదించవలెనని భారత ప్రతినిధి వర్గం ప్రతిపాదించ గోరిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని మోషీ మహాసభ రాజకీయ సంఘం అధ్యక్షుడు పట్టుపట్టడం న్యాయమా?

"ఇది వివాదాస్పద విషయం కాబట్టి దీనిపై తీర్మానం తగ" దని ఆయన చెప్పడం అర్థం లేని మాట. చైనా దురాక్రమణను మోషీ మహాసభ ఖండించాలని భారత ప్రతినిధివర్గం కోరడమైనా అసమంజసం కాదు. ఇంతవరకు పోకుండా, ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలలో కొన్ని కొలంబోలో సమావేశమై చేసిన ప్రతిపాదనలకు మినహాయింపులు లేకుండా చైనా సమ్మతించవలెనన్న తీర్మానాన్ని మాత్రమే భారత ప్రతినిధివర్గం ప్రతిపాదించగోరింది. దీనికికూడా వీలులేకుండా చేసిన తర్వాత ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల సంస్థ మరి మిగల నక్కర లేదు!

చైనాకు ఎక్కడ కోపం వస్తుందో అని మోషీ మహాసభ ఇంత పిరికితనం చూపినట్టు భావించవచ్చు. ఏ పాశ్చాత్య రాజ్యానికో వ్యతిరేకంగా తీర్మానం చేయవలసి వస్తే ఈ మహాసభ "నన్ను చూడు! నా ప్రతాపం చూడు!" అన్నట్టుగా వ్యవహరించేదే! సామాజ్య తత్వాన్ని ఎవరు ప్రదర్శించినా అది దుస్సహమే! అయినా, చైనా సామ్రాజ్యతత్వాన్ని ఖండించకపోగా, కొలంబో ప్రతిపాదనలకు అది పూర్తిగా ఆమోదించాలన్న తీర్మానానికి సయితం అవకాశం లేకుండా మోషీ మహాసభ చేసిన తర్వాత, ఆ సభనుంచి ఇండియా విష్క్రమించడమైనా చాలదు; ఆఫ్రో - ఆసియన్ సంస్థనుంచి కూడా అది వెంటనే తప్పుకోవాలి.

శ్రీ శివరామ ప్రసాద్ పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 8— ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ యన్. ఆర్. వై. శివరామప్రసాద్ 9వ తేదీన తల్లవల్లిలో ఉంటారు. 10వ తేదీనుంచి 13 వ తేదీవరకు పామర్రు, గుడివాడ బ్లాకులలో పర్యటించి 14వ తేదీకి ఇక్కడకు తిరిగి వస్తారు.

ఉత్తర కలకత్తాలో ఫిబ్రవరి ఆరవ తేదీ రాత్రి ఒక జనవాసగిడ్డంగిలో సంభవించిన అగ్ని ప్రమాదంలో విశేష నష్టం సంభవించింది.

[1 వ పేజీ తరువాయి]

రావల్పిండి, ఢిల్లీలలో తాము జరిపిన సంభాషణల ఫలితంగా కాశ్మీర్ సమస్యపై సంతృప్తికరమైన పరిష్కారం కుదుర్చుకొనడానికి వీలుగా తమ మధ్యగల విభేదాలు కొంతవరకు తగ్గినవని ఆయన అన్నారు.

నాలుగవ పర్యాయం కూడా సంభాషణలు జరుగుతాయని మీరు ఆశిస్తున్నారా అని ప్రశ్నించగా ఒక ఒప్పందం కుదిరే వరకు తమ కృషి కొనసాగుతుందని ఆయన సమాధాన మిచ్చారు.

విదేశాంగ మంత్రి పదవి స్వీకరించిన రుట్టో తన పదవీ నిర్వాహణలో విజయం సాధించాలని కోరుతూ సర్దార్ స్వర్ణసింగ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వం క్రింద ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడగల వన్న ఆశాభావాన్ని సర్దార్ స్వర్ణసింగ్ వెలిబుచ్చారు.

ఇందో పాకిస్తాన్ మంత్రుల మధ్య తొలిదశ సంభాషణలు ముగిసిన తర్వాత తాను, భుట్టో కలసి చేసిన సంయుక్త అభ్యర్థనకు ప్రతికల వారు అనుగుణంగా వ్యవహరించినందుకు ఆయన తన సంతృప్తిని వ్యక్తపరిచారు.

మొత్తం మీద తమ సంయుక్త ప్రకటన ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతను సడలించడానికి తోడ్పడిందని ఆయన అన్నారు.

సర్దార్ స్వర్ణసింగ్, భారతీయ ప్రతినిధి వర్గంలోని తదితర సభ్యులు, పాకిస్తాన్‌లోని భారతీయ హైకమిషనర్ జి. పార్థసారథి భారత వైమానిక దళానికి చెందిన డకోటా విమానంలో 35 నిముషాలు ఆలస్యంగా ఇక్కడకు వచ్చారు. శ్రీ జి. పార్థసారథి భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపేందుకు మిత్తం రెండు రోజుల క్రితం ఢిల్లీ వెళ్ళారు.

భారత ప్రతినిధివర్గానికి విమానాశ్రయంలో భుట్టో, ఇండియాలోని పాకిస్తాన్ హైకమిషనర్ ఆగా హిలాలీ, బ్రిటిష్ హైకమిషనర్ సర్ మోరిస్ జేమ్స్, పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం ఉన్నతోద్యోగులు స్వాగతమిచ్చారు.

భారత ప్రతినిధివర్గంలో ఈ క్రిందివారు వున్నారు.

కామన్‌వెల్త్ కార్యదర్శి శ్రీ వై. డి. గుండేలియా, కాశ్మీర్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ శంకర్ ప్రసాద్, విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన శ్రీ చోప్రా, శ్రీ ఆలోక్‌బిజ్, శ్రీ బి. ఎల్. శర్మ, సింధు నదీజలాల కమిషన్‌లో భారత ప్రతినిధి శ్రీ హెచ్. సి. కార్లా.

భద్రాచలం, వెంకటాపురం సమితుల ఎన్నికలు

18, 23 తేదీలలో నిర్వహణ

(ఆంధ్రజ్యోతి విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 8 — భద్రాచలం బ్లాక్ ఎన్నికలు 23 వ తేదీన. వెంకటాపురం బ్లాక్ ఎన్నికలు 18 తేదీన జరుగుతాయి.

"ఆంధ్రజ్యోతి" విలేకరితో పరిషత్తు చైర్మన్ శ్రీ జలగం వెంగళరావు మొన్న మాట్లాడుతూ వెంకటాపురం బ్లాక్ అధ్యక్షులుగా శ్రీ దేవ్‌గారి పేరును పంచాయతీ అధ్యక్షులు సూచిస్తున్నారని కాగా వీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరగవచ్చునని చెప్పారు.

భద్రచలం బ్లాక్ ఎన్నికలను అయన ప్రస్తావించి, ఇక్కడ కాంగ్రెస్‌ను కమ్యూనిస్టులకు తీవ్రమైన పోటీ వుండవచ్చునని చెప్పారు.

ఈ బ్లాక్‌లోనే కాంగ్రెస్ సభ్యులు పదకొండు మంది, కమ్యూనిస్టు సభ్యులు పది మంది, ఒకరు ఇండిపెండెంట్ సభ్యులు వున్నారు.

పంచాయతీ అధ్యక్షుల నుంచి ఒకరిని బ్లాక్ అధ్యక్షులుగా ఎన్నికొనాలని అధిక సంఖ్యాకులు సూచిస్తున్నారని, ఈ సూచన పరిశీలనలో వున్నదని ఆయన చెప్పారు.

మన సంస్కృతిపై సమగ్ర గ్రంథావళి

ప్రచురణకు జాతీయ పుస్తక సంస్థ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8—జాతీయ సమైక్యం దృష్ట్యా భారతదేశం నైసర్గిక పరిస్థితులు, సాంస్కృతిక విషయాలను గురించి సమగ్రమైన పుస్తకాలను ప్రచురించడానికి జాతీయ పుస్తక ప్రచురణ సంస్థ ఒక పథకాన్ని రూపొందించినదని ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. వి. కేస్కర్ నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

ఈ పుస్తకాలు భారతీయ భాషలన్నింటిలోను వెలువడగలవని, సుమారు 50 రకాలుగా వుండే ఈ పుస్తకాలను ఒక్కొక్క భాషలో అయిదువేల ప్రతులను ముద్రిస్తారని వీటి రచన విషయంలో ప్రముఖుల సహకారం తీసుకొన బడుతుందని ఆయన వివరించారు.

కేంద్ర విద్యామంత్రిత్వ శాఖవారు ఈ పథకాన్ని ఆమోదించారని, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని అభ్యర్థించడానికి తాము నిశ్చయించామని ఆయన చెప్పారు.

19 వ శతాబ్దపు భారతీయ చరిత్రను గురించి సమగ్రమైన పుస్తకాన్ని వ్రాయడానికి సామాన్య మానవునికి అర్థం అయ్యే భాషలో సామాన్య శాస్త్ర గ్రంథాలను వ్రాయడానికి కూడా ఒక పథకాన్ని సంస్థ రూపొందించినట్టు ఆయన తెలియజేశారు. అయితే ఆత్యయిక పరిస్థితి దృష్ట్యా ఈ పథకాన్ని వచ్చే ఏడాదికి వాయిదా వేశామని ఆయన అన్నారు.

ప్రపంచ భాషలలో వున్న ప్రముఖ గ్రంథాలను భారతీయ భాషలలోను ప్రముఖ భారతీయ గ్రంథాలను ఆంగ్లంలోను ప్రచురించడానికి ఒక పథకాన్ని తయారు చేశామని ఆయన చెప్పారు.

అమరావతిలో "విక్రమాదిత్య" కృతిసమర్పణ

ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్య అధ్యక్షతన

అమరావతి, ఫిబ్రవరి 8—స్థానిక శ్రీరామకృష్ణ విద్యాపీఠంలో జరిగిన కృతి సమర్పణోత్సవానికి అధ్యక్షత వహిస్తూ ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్య పూర్వ సుకృతం వలితంగా కవులు జన్మిస్తారని చెప్పారు.

శ్రీ మహావాది వెంకటరత్నంగారు రచించిన "విక్రమాదిత్య" కావ్యాన్ని మాజీ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళికి అంకితమిస్తున్న సందర్భంలో ఈ సభ ఏర్పాటు చేయబడింది.

శ్రీ డి. లక్ష్మీపతిగారు స్వాగతం యిచ్చారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు రచయితతో తమకున్న స్నేహాన్ని వివరిస్తూ, ఈ కావ్యాన్ని తమకు అంకితం యిచ్చినందుకు ధన్యవాదాలు చెప్పారు.

తదనంతరం కవితాగోష్ఠి జరిగింది.

సోంపేట తాలూకా స్వర్ణకారుల మహాసభ

సోంపేట, ఫిబ్రవరి 8— సోంపేట తాలూకా స్వర్ణకారుల మహాసభ ఇటీవల ఇక్కడ శ్రీ ఇందుకూరి సత్యనారాయణరాజు అధ్యక్షతన జరిగింది.

బంగారం కంట్రోలు చట్టం దృష్ట్యా ఏర్పడిన పరిస్థితిని చర్చించారు. ప్రభుత్వానికి తమ పరిస్థితి తెలియజేయ వలసిందిగా సంఘం అధ్యక్షుడు శ్రీ తాళాపత్తుల మృత్యుంజయ ఆచారి ఒక వినతి పత్రాన్ని సోంపేట తహశీల్‌దార్‌కు సమర్పించారు.

కేంద్ర ప్రభుత్వానికి 70 వేల టన్నుల బియ్యం సరఫరా

పశ్చిమ గోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిర్ణయం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 8— పశ్చిమ గోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఇటీవల ఇక్కడ శ్రీ కొల్లివర కోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా 70 వేల టన్నుల బియ్యం సరఫరా చేయడానికి నిర్ణయించారు.

శ్రీయుతులు కె. కోటేశ్వరరావు, చెన్నారెడ్డి సత్యనారాయణ, కె. సుబ్బరాజు, సి. సత్యనారాయణ, ఇ. అప్పలస్వామి గార్లతో మునిసిపల్ పరిపాలనా శాఖ రీజనల్ డైరెక్టర్ వద్దకు ఒక రాయబారవర్గాన్ని పంపడానికి, తాడేపల్లిగూడెం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఒక ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది.

మంత్రి చెన్నారెడ్డిచే అన్నవర క్షేత్ర సందర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఫిబ్రవరి 8— భీష్మ ఏకాదశి సందర్భంలో అన్నవరం శ్రీ సత్యన్నారాయణమూర్తి దేవాలయంలో అయిదువేల వ్రతాలు జరిగినవి. 4 వ తేదీన వ్రణాశికా శాఖ మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి, శ్రీ ఎం. తిరుమలరావు, ఎం. పి. వ్రతాలు చేయించారు.

మంత్రి చెన్నారెడ్డి అన్నవరం రాగానే దేవాలయంవద్ద వంశపారంపర్య ధర్మకర్త శ్రీ రాజా ఐ. వి. గోపాలరావు, మేనేజర్ శ్రీ డి. వెంకటరావు, దేవాలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు.

ఆ తదువాత మంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేయడానికి తంబళపల్లి వెళ్ళారు. ఆయనవెంట జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి, శ్రీ యం. వి. యస్. సుబ్బరాజు (చీఫ్ విప్) శాసన సభ్యులు శ్రీయుతులు వి. వి. కృష్ణంరాజు బహదూరు, వడ్డి ముత్యాలరావు ప్రభృతులు వున్నారు.

కీన్యా ప్రతినిధుల అరెస్టు

ఆస్కార్ కాంబోనా వివరణ

మోషి ఫిబ్రవరి 8 —ఆఫ్రో-ఆసియన్ సమైక్య సాధన మహాసభకు హాజరు కాగోరిన కీన్యా ఆఫ్రికన్ పీపుల్స్ పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులు అరెస్టు చేయబడినట్టు మహాసభ అధ్యక్షుడు ఆస్కార్ కాంబోనా ప్రకటించారు.

కీన్యా నుంచి టాంగనీకాలో ప్రవేశించడంపై బ్రిటిష్ చట్టం ప్రకారం నిషేధం వున్నదని, దాన్ని అనుసరించి వారు అరెస్టు చేయబడినారని ఆయన వివరించారు. ఈ విషయాన్ని కీన్యా ఆఫ్రికన్ పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు పాల్‌పీగీతో జరిపిన సంభాషణల సందర్భంలో కాంబోనా వెల్లడించారు.

కీన్యా ఆఫ్రికన్ పీపుల్స్ పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులను కీన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ సభ్యులు తీవ్రంగా కొట్టి మోషి జైలులో వేశారన్న వార్తనివి నెగీ నైరోబీ నుంచి ఇక్కడకు వచ్చారు.

వారి రక్షణ కోసమే వారు అరెస్టు చేయబడినట్టు కాంబోనా చెప్పారు.

నెల్లూరులో శ్రీ వి. వి. గిరి కుమారుని వివాహం

నెల్లూరు, ఫిబ్రవరి 8—నెల్లూరులో నిన్న ఉదయం 8-30 గంటలకు శ్రీ విస్సా కృష్ణమూర్తిగారి చెల్లెలు చిరంజీవి సౌభాగ్యవతి లక్ష్మీకి, కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరిగారి కుమారుడు చిరంజీవి మల్లిక్ గిరికి అతి వైభవంగా వివాహ మహోత్సవం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డి, శ్రీ ఏ. బలరామరెడ్డి (వ్యవసాయ మంత్రి) శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి (సీటి పారుదల మంత్రి) గార్లు, శ్రీ జి. డి. నాయుడు (కోయంబత్తూర్) డాక్టర్ థామస్ సైమన్స్ (అమెరికన్ కౌన్సిల్ జనరల్). పురప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

శ్రీ ఎస్. రాధాకృష్ణన్ (ప్రెసిడెంటు) శ్రీ జాకీర్ హుసేన్, (వైస్ ప్రెసిడెంటు) శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు శుభ సందేశాలు పంపారు.

* * *

విశాఖపట్నం, ఫిబ్రవరి 8—విశాఖపట్నం ప్లానింగ్ ట్రస్టు అధ్యక్షుడు శ్రీ టి. గురుమూర్తి తమ కుమార్తె సౌభాగ్యవతి యశోధరను ఆంధ్ర యూనివర్శిటీ ఫిజిక్స్ లెక్చరర్ శ్రీ అభిరామరెడ్డి కిచ్చి జనవరి 31 వ తేదీన తిరుపతిలో వైభవంగా వివాహం చేశారు.

ఆదివారంనాడు ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన తేనీటి విందుకు పెక్కుమంది ప్రముఖులు హాజరైనారు.

న్యూఢిల్లీలో మొన్న అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగించినప్పటి చిత్రం

"భూమి శిస్తు వసూలును వాయిదా వేయాలి"

రాష్ట్రంలో ఈ ఏటి పంటల పరిస్థితి దృష్ట్యా ఈ చర్య అవసరమని ఆచార్య రంగా విజ్ఞప్తి

జామ నివారణ కార్యక్రమాలను కేంద్రం నిర్వహించాలని స్వతంత్రపార్టీ అధ్యక్షుని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 8—

ఈ సంవత్సరం రాష్ట్రంలో వరి, వేరుశనగ పంటలు సగానికి సగం పండినందువల్ల భూమిశిస్తు వసూలును వాయిదా వేయాలని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

శ్రీ రంగా నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, పంటలు తగ్గడానికి తోడు ధరలు పడిపోయినవని, పైగా ఆదనపు శిస్తుభారం కొన్ని సందర్భాలలో రెట్టింపుకు పెరిగినదని అన్నారు.

రక్షణ నిధినికూడా ప్రస్తుతం బలవంతంగా వసూలు చేస్తున్నారని, ఈ కారణాలవల్ల భూమిశిస్తు వసూలును ఇప్పటికి వాయిదా వేయాలని ఆయన చెప్పారు.

జాతీయ రక్షణనిధికి ప్రథమంలో స్వచ్ఛందంగానే విరాళాలను వసూలు చేసినప్పటికీ, ప్రస్తుతం బలవంతంగా వసూలు చేస్తున్నట్టు రైతులు ఫిర్యాదు చేస్తున్నారని, ఇది సరిఅయిన పద్ధతి కాదని, ప్రతి వ్యక్తి దగ్గర ఒక రూపాయి లేక అర్ధ రూపాయ వసూలు చేసి, యిందుకు విదర్భనంగా కార్డులు ఇస్తే ఎటువంటి ఇబ్బంది వుండదని ఆయన సూచించారు.

జామనివారణ కార్యక్రమాలు

జామ ప్రాంతాలలో జామ నివారణ కార్యక్రమాలను నిర్వహించడం ఏ ఒక్క రాష్ట్రానికి సాధ్యమైన పని కాదని అందువల్ల వాటిని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని, ఇందుకు ప్రత్యేకమైన బోర్డులను ఏర్పాటు చేయాలని, ఈ విషయమై తాను కేంద్రప్రభుత్వంతో సంప్రతించ దలచానని ఆయన తెలియజేశారు.

జామ నివారణ చర్యలను తీసుకొంటేనే గాని పంటల ఫీమా పథకాన్ని అమలు జరపడానికి వీలుపడదని ఆయన అన్నారు.

చిన్న తరగతి నీటి పారుదల పథకాల ప్రాముఖ్యాన్ని కేంద్ర ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ ఇప్పటికి గుర్తించినందుకు సంతోషమని అంటూ ఈ ప్రాజెక్టుల విషయంలో రాజకీయాలకు అతీతంగా వుండాలని ఆయన చెప్పారు.

రైతుకు గిట్టుబాటు ధరపై హామీ లేక పోయినట్లయితే ఉత్పత్తిని పెంచడానికి అతనికి ఆసక్తి వుండదని, దీనికి కారణం వ్యవసాయపు ఖర్చు నానాటికి పెరిగిపోతున్నదని శ్రీ రంగా అన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టడానికి తగు చర్యలను తీసుకొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కొలంబో ప్రతిపాదనలు

చైనా పూర్తిగా అంగీకరించాలని హైదరాబాద్ కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 8— కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా అంగీకరించడం ద్వారా తమ సుముఖత్వాన్ని ప్రకటించవలసిందిగా చైనాను భారత కమ్యూనిస్టుపార్టీ హైదరాబాద్ పట్టణ సమితి కోరింది.

నేడిక్కడ ముగిసిన ఈ సమితి రెండు రోజులు సమావేశంలో ఒక తీర్మానం ఆమోదిస్తూ, కొలంబో ప్రతిపాదనలను ఇండియా ఆమోదించడం వల్ల ఈ దేశ ప్రజలు, ప్రభుత్వం శాంతిని కోరుతున్నట్టు ఋజువయిందని తెలియ జేసింది

నిర్బంధంలో వున్న కమ్యూనిస్టు నాయకుల నందరిని వెంటనే విడుదల చేయవలసిందిగా ఈ మండలి ప్రభుత్వాన్ని కోరింది

నల్గొండ పట్టణం అభివృద్ధికి 7 లక్షలు

తృతీయ ప్రణాళికా కాలంలో ఖర్చుకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8—15 లక్షల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న నల్గొండ పట్టణ నీటి సరఫరా పథకం మే నెలలో పూర్తవుతుందని ఇక్కడ అధికారయుతంగా తెలిసింది. పట్టణంలో 50 కుళాయిలను బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేస్తారు.

నల్గొండ పట్టణాభివృద్ధికి తృతీయ ప్రణాళికా కాలంలో 6 81 లక్షల రూపాయలు ఖర్చు పెడతారు. ఇందులో రోడ్ల అభివృద్ధికి లక్ష రూపాయలు, మూడు లక్షల రూపాయలు మురుగు నీటి పథకానికి వినియోగిస్తారు

మునిసిపల్ ప్రాంతంలో అక్రమాలు సంకం విదించడానికి మునిసిపాలిటీకి ప్రభుత్వం అనుమతించింది. అక్రమాలు పన్ను విధించడానికి మునిసిపాలిటీ నిర్ణయించి, కొన్ని ప్రతిపాదనలు సమర్పించింది. అక్రమాలు పన్నుల వల్ల మునిసిపాలిటీకి సాలీనా లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని భావించబడుతున్నది.

హైదరాబాద్‌లో జూదగృహాలపై పోలీసుల దాడి

నాలుగువేల రూపాయల నగదు స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— క్రొత్తగా ఏర్పాటు చేయబడిన ప్రత్యేక పోలీస్ స్క్వాడ్‌వారు ఇటీవల నిద్దంబర్ బజార్‌లోని ఒక ఇంటిపై దాడిచేసి 4134 రూపాయల నగదు స్వాధీనం చేసుకొన్నారు, ముగ్గురిని అరెస్టు చేశారు.

ఈ దాడికి పోలీస్ డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. పొన్నయ్య ఆధ్వర్యం వహించారు.

"చదువు పూర్తిచేసి సైన్యంలో చేరండి"

వైద్య విద్యార్థులకు కర్నల్ రాజు ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూర్, ఫిబ్రవరి 8—దేశవిదేశాలకు అయిదు వేల మంది డాక్టర్లు కావాలని కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి కర్నల్ డి. యస్. రాజు నిన్న మణిపాల్ వైద్య కళాశాలలో ప్రసంగిస్తూ చెప్పారు. రక్షణావసరాలకు రెండు వేల మంది డాక్టర్లు అవసరమని ఆయన చెప్పారు. వైద్య విద్యార్థులు చదువు పూర్తి చేసుకొని సైన్యంలో చేరాలని ఆయన ఉద్బోధించారు.

సతీ సహగమనం

బలవంతంపై చేస్తున్న స్త్రీని పోలీసులు కాపాడిన వైనం

ఐండా, ఫిబ్రవరి 8—ఇక్కడకు నాలుగుమైళ్ళ దూరంలో వున్న మఖోహర్ గ్రామంలో మొన్న ఆరవ తేదీన సతీ సహగమనానికి యత్నించిన ఒక హరిజన స్త్రీని పోలీసులు రక్షించారు.

సతీ సహగమనానికి ప్రయత్నం జరుగుతున్నదనే వార్త రాగానే నగర పోలీసుదళం వెంటనే అక్కడకు వెళ్ళి, చితి జ్వాలలకు బలి కానున్న ఆ హరిజన స్త్రీని కాపాడారు.

సతీ సహగమనం చేయవలసిందిగా తనను బలవంతం చేశారని ఆమె పోలీసులకు చెప్పినట్టు తెలుస్తున్నది.

గుజరాత్ గ్రామ పంచాయతీల మంత్రి శ్రీ ఆర్. ఆరాజీ ఫిబ్రవరి 7 వ తేదీన అహమ్మదాబాద్‌లో మాట్లాడుతూ, కచ్ జిల్లాలోని కొన్నిచోట్ల మినహాగా గుజరాత్‌లో మిగిలిన అన్ని ప్రాంతాలలో ఏప్రిల్ ఒకటవ తేదీన పంచాయతీ రాజ్య పథకం అమలులోకి రాగలదని చెప్పారు.

సైనికుల పిల్లలకు ఉచిత భోజనం

రాష్ట్ర ప్రభుత్వంచే నిబంధనల సడలింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 — జాతీయ ఆత్యయిక పరిస్థితి దృష్ట్యా, సరిహద్దులలో పోరాడుతున్న సైనిక సిబ్బంది పిల్లలకు విద్యార్థి వసతి గృహాలలోను, అనాథ శరణాలయాలలోను ఉచిత భోజన సౌకర్యం కలిగ జేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. వారి వ్యక్తిగత ఆదాయాలను లెక్కలోకి తీసుకోకుండా ఈ ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం సాలీనా మూడు వందల రూపాయల ఆదాయం పైబడిన కుటుంబాలవారి పిల్లలకు ఈ సౌకర్యం లేదు. ఆత్యయిక పరిస్థితి ఉన్నంత కాలం ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి.

ఈ సౌకర్యం పొందగోరే వారు తన తండ్రి పని చేస్తున్న సైనికాధికారి వద్దనుంచి ధృవ పత్రం తీసుకు వచ్చి సమర్పించాలి.

స్వచ్ఛంద సేవాదళాలలో అభ్యర్థుల ఎన్నిక

అన్ని స్థాయిలలో నమోదు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 8— స్వచ్ఛందదళాలలో పౌరులు తమ పేర్లను నమోదు చేసుకొనడానికి అనువుగా కేంద్ర పౌర మండలి నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది.

ఈ సందర్భంలో జిల్లా, బ్లాక్, మునిసిపల్‌స్థాయిలలో నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వం కలెక్టర్లను కోరింది. గ్రామ స్థాయిలో కూడా నమోదు చేసుకొనే సౌకర్యం కలుగజేస్తారు.

ప్రస్తుతం జాతీయ, వలంటీర్ రైఫిల్స్, నేషనల్ కాడెట్ కార్ప్స్, పౌర రక్షణ హోమ్ గార్డ్స్, వలంటీర్ లేజర్ కార్ప్స్ లలో శిక్షణ ఇవ్వడానికి అభ్యర్థులను తీసుకొంటారు.

ఆహారం సలహాసంఘాన్ని వెంటనే రద్దు చేయవలసిందిగా మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

దినవాక్యం

పొగాకు గిట్టుబాటు ధర నిర్ణయం

వర్జీనియా మరియు నాటు పొగాకు రైతులకు యిదివరకు ఎన్నడు ఎరుగనట్టి కష్టకాలం అనన్నమైంది. ప్రకృతి కూడా ఈ రైతాంగం మీద శీతకన్నువేసింది. నారు ఎకరానికి ఒకటికి 60 రూపాయలు లగాయతూ 200 రూపాయల దరతో కొనవలసివచ్చింది. యింత హెచ్చు ధరకు నారు కొన్నప్పటికి రైతులు దాన్ని సకాలములో నాటలేక పోయినారు. నాటినా మొక్క సమానంగా ఎదగలేదు. ఈనాడు పొగాకు రైతాంగానికి క్లిష్ట పరిస్థితి ఏర్పడిన కారణంగా రైతులకు సరిఅయిన ధర వచ్చునట్టు ప్రభుత్వం పూనుకోవాలి. లేనియెడల లక్షలాది రైతు కుటుంబాలు నాశనం కాక తప్పదు.

గత సంవత్సరం పుట్టికి 800 రూపాయల నుంచి 825 రూపాయలు ధర పలికింది. ఆ సంవత్సరం ఎకరాకు ఆకు బాగా దిగుబడి అయింది. కాగా ఈ ఏడాది అందులో సగం కూడా దిగుబడ అయ్యేటట్టు కనపడుచుటలేదు. ఆకు రంగు ఈ సంవత్సరం నాణ్యంగా వున్నప్పటికీ అదే ధరను ఈ సంవత్సరం యివ్వడం చాలా అన్యాయం. ఏదైనప్పటికి పుట్టి ఒకటింటికి కనీసం ధర 1000 రూపాయల నుంచి 1200 రూపాయల వరకు వుంటేన

"శాస్త్రీయంగా దేశాన్ని శక్తిమంతం చేయాలి"

ప్రస్తుత పరిస్థితులలో పరిశోధనకు హెచ్చు ప్రాముఖ్యం వున్నట్టు శ్రీ చవాన్ వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 8 —

శత్రువును ఎదుర్కొనే నిమిత్తం జనదేశం ఆర్థిక, శాస్త్రీయ రంగాలలో పటిష్టవంతంగా వుండాలని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

నగరంలోని ఒక వైద్య పరిశోధనా సంస్థకు శ్రీ చవాన్ నిన్న శంకుస్థాపన చేస్తూ, దేశానికి నైతిక బలగం వున్నంత మాత్రాన చాలదని, ఒక్కొక్కసారి శాస్త్రవేత్తల సహాయంవల్ల యుద్ధంలో విజయం సాధించడానికి వీలుపడుతుందని, అందువల్ల శాస్త్రీయ పరిశోధనకు హెచ్చు ప్రాముఖ్యాన్ని ఇవ్వవలసి వుందని అన్నారు.

ఇక్కడకు రెండ్రోజుల్లో దూరంలో వున్న ఉత్తరవరాలో జరిగిన మరొక సభలో శ్రీ చవాన్ మాట్లాడుతూ, దురాక్రమణ మనస్తత్వంగల పొరుగువాడు పదేపదే దాడి జరిపిన పక్షంలో తీవ్రంగా ఎదుర్కొనడానికి దేశాన్ని అన్నిరంగాలలోను శక్తిమంతం చేయాలని చెప్పారు.

ప్రతి వ్యక్తి ఏవనిని నిర్వహించినప్పటికీ దేశ స్వాతంత్ర్య పరిరక్షణ బాధ్యతను గుర్తునందుంచుకొని ఆ పని చేయాలని ఆయన ఉద్బోధించారు.

ఈ సభలో ఉత్తరపార మోటార్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీకార్మికులు, యజమానులు కలసి రక్షణ నిధికి 12,91,000 రూపాయలను విరాళంగా ఇచ్చారు.

కలకత్తాలో జరిగిన మరొక సభలో శ్రీ చవాన్ ప్రసంగిస్తూ అత్యయిక పరిస్థితిలోనే కాక భవిష్యత్తులో కూడా దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా వుంచడానికి వర్తకులు కృషి చేయాలని చెప్పారు.

రాష్ట్ర ప్రణాళికల పునర్వ్యవస్థీకరణ

అధికోత్పత్తి లక్ష్యంతో జరగాలని రాష్ట్రాలకు శ్రీ నందా సూచన

పాట్నా, ఫిబ్రవరి 7— అధికోత్పత్తి సాధనను దృష్టిలో వుంచుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆర్థిక ప్రణాళికలను పునర్వ్యవస్థీకరించడం అవసరమని కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా సూచించారు.

ఉత్పత్తి పథకాలు కానివాటిపై సాధ్యమైనంతవరకు పెట్టుబడులను నెట్టరాదని ఆయన సూచించారు.

శ్రీ నందా నే డిక్కడ జరిగిన పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఈ విధానం వల్ల రాష్ట్ర ప్రణాళిక రూపాన్ని పూర్తిగా మార్పు చేసినట్టు కాగలదని భావించనక్కర్లేదు. పన్నులను పెంచడంద్వారాను ఋణాలను ఇతోధికంగా సేకరించడం ద్వారాను, రక్షణావసరాలకు అవసరమైన వనరులను సేకరించడానికి ప్రణాళికా పథకాలను సర్దుబాటు చేసినట్టు కాగలదని శ్రీ నందా వివరించారు.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం

శ్రీ డాంగే ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—ఇండియా కమ్యూనిస్టుపార్టీ చెయిర్మన్ శ్రీ ఎస్. ఏ. డాంగే నిన్న ఇక్కడ పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఇటీవల సోవియెట్ యూనియన్‌కు, కొన్ని తూర్పు యూరోపియన్ దేశాలకు తాను జరిపిన యాత్ర అనుభవాలను తెలియజేశారు.

శ్రీ డాంగే నాలుగు గంటలపాటు ప్రసంగించారు. ఆయన చైనా - ఇండియా సరిహద్దు వివాద చరిత్రను పేర్కొని విదేశ కమ్యూనిస్టు నాయకుల అభిప్రాయాలను తెలియజేశారట.

శ్రీ డాంగే కొలంబో ప్రతిపాదనలను వివరించి వాటిని ఆమోదించడంలో ఇండియా ప్రభుత్వం సముచిత తర్కాన్ని తీసుకున్నదని తెలిపారట.

పిఠాపురంలో పంచదార ఫ్యాక్టరీ ఉద్యోగులకు వీడ్కోలు

పిఠాపురం, ఫిబ్రవరి 8 —శ్రీయుతులు ఎ. వి. తలపతిరావు, ఎ. వీరాచారి. స్థానిక కిర్లంపూడి పంచదార ఫ్యాక్టరీవారు ఉద్యోగాలు వదలి వెడుతున్న సందర్భంలో ఆ ఫ్యాక్టరీ సిబ్బంది, కార్మికులు ఇటీవల వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. భావనాచారి అధ్యక్షత వహించారు. శ్రీ భావనాచారి ప్రసంగిస్తూ, శ్రీ తలపతిరావు, శ్రీ వీరాచారి ఫ్యాక్టరీకి చేసిన సేవలను కొనియాడారు.

శ్రీయుతులు తలపతిరావు, వీరాచారి ఉచిత రీతిని సమాధాన మివ్వాలని,

"దురాక్రమణ" పదం

మోషీ సభలో ఇండియా ప్రయోగించినందుకు చైనా ఆక్రోశం

మోషీ, ఫిబ్రవరి 7—ఆఫ్రో-ఆసియన్ సమైక్యసాధన మహాసభ ప్రారంభ సమావేశంలో ఇండియా ప్రతినిధి తమ దేశంపై చైనా "దురాక్రమణ" చేసిందనడం టాంగనీకాలోని చైనా రాయబారికి, ఇండియా హైకమిషనర్‌కు జరిగిన ఒప్పందానికి విరుద్ధమని చైనా ప్రతినిధివర్గం మహాసభ అధ్యక్షునికి అధిక్షేపణ తెలియజేసింది.

ఇండియా - చైనా వివాదంపై భారత ప్రతినిధివర్గం ఎలాంటి "మాత్సర్యపూరిత" ప్రసంగం చేయలేదని టాంగనీకాలోని ఇండియా, చైనాల ప్రతినిధుల మధ్య ఒప్పందం కుదిరిందని చైనా ప్రతినిధివర్గం వాదం.

భారత ప్రతినిధి వర్గానికి సమాధానమివ్వడానికి తమకు అవకాశమివ్వాలని చైనా ప్రతినిధి వర్గం కోరింది. కాని, సభ కార్యక్రమ నిబంధనావళి ప్రకారం అలాంటి అవకాశమివ్వడానికి వీలులేదు.

ఇది అనధికార మహాసభ అయినందున, ఈ వివాదంలోకి ఇండియా హైకమిషనర్ పేరును తీసుకువచ్చినందుకు ఇక్కడి పరిశీలకులు తమ విచారం వ్యక్తం చేస్తున్నారు.

ఇలాంటి ఎత్తుగడలను అవలంబించడం ద్వారా ఇండియా - చైనా వివాదంపై భారత ప్రతినిధి వర్గం ఎలాంటి తీర్మానాన్ని ప్రతిపాదించకుండా చేయాలని చైనా ప్రతినిధి వర్గం యోచిస్తున్నదని ఈ పరిశీలకులు అంటున్నారు.

దక్షిణాఫ్రికా జాతీయ కాంగ్రెస్ సభ్యులకు అఖండ స్వాగతం

ప్రవాసంలో వున్న దక్షిణాఫ్రికా కాంగ్రెస్ సభ్యులు సభలో ప్రవేశించగానే సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

దక్షిణాఫ్రికా ప్రజల పిలుపునకు తొడ్పడవలసిందిగా ఈ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఆలివర్ టాంబో విజ్ఞప్తి చేయగానే సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

దక్షిణాఫ్రికా భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ యూసఫ్ దాదూ ఈ మహాసభకు పరిశీలకుడుగా వచ్చారు.

గుంటూరు ఎన్. జి. ఓ ల సంఘం చేనాటికలపోటీలు

గుంటూరు, ఫిబ్రవరి 7—23, 24, 25 తేదీలలో గుంటూరు ఎన్. జి. ఓ. ల నాట్యకళాసమితివారి ఆధ్వర్యాన గుంటూరులో నాటికల పోటీలు నిర్వహించబడతాయి. ఇవి జిల్లాలోని యన్. జి. ఓ. లకు మాత్రమే పరిమితమై నడపబడతాయి.

పాల్గొన దలచినవారు నాట్యకళాసమితి కార్యదర్శి వద్దనుంచి దరఖాస్తు ఫారాలు, నిబంధనలు పొందవచ్చు. ప్రవేశ రుసుం 5 రూపాయలు. రుసుంతో దరఖాస్తులను యీనెల 10 వ తేదీలోగా, "డి. హరిసింగ్. యన్. జి. ఓ. ల హోమ్, గుంటూరు"అనే చిరునామాకు పంపాలని కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

బందరులో మొన్న జరిగిన ఆంధ్ర ప్రాంతం స్వర్ణకారుల సభలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య ఉపన్యసించినప్పటి చిత్రం

బంగారపు పనివారలకు జీవనోపాధి కల్పన

తగు విధంగా తోడ్పడవలసిందిగా రాష్ట్రాలను కోరగలమని శ్రీ కోటక్ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 8—

నిరుద్యోగులైన స్వర్ణకారులకు ప్రత్యామ్నాయ జీవనోపాధిని కల్పించడంలో తోడ్పడవలసిందిగా తాను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వాలను కోరగలనని బంగారపు కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

గత కొలది వారాలుగా బంగారపు వర్తకులు తగిన పనులను కల్పించక పోవడం వల్ల వేలాది స్వర్ణకారులు నిరుద్యోగులుగా మారవలసి వచ్చినదని దేశంలోని స్వర్ణకారుల సంఘాలనుంచి వచ్చిన ఫిర్యాదులను కంట్రోల్‌బోర్డు తీవ్రంగా పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

నిరుద్యోగులైన స్వర్ణకారులకు ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీల హెచ్చు ప్రాముఖ్యాన్ని ఇచ్చి అవసరమైన పక్షంలో నిపుణులైన వారిని ఆయుర కర్మాగారాలు మొదలైన వాటిలో చేర్చుకొనదగునని ఆయన సూచించారు.

14 కేరట్ల బంగారు నగల తయారీలో స్వర్ణకారులకు పనిని కల్పించవలసిందిగా వర్తకులను తాను కోరగలనని, తన కోరికను వారు మన్నించగలరని ఆశిస్తున్నానని శ్రీ కోటక్ అన్నారు.

వేలాది ఎవివారలకు పునరావాసపు గ్రాంటులను మంజూరు చేయడం ఆచరణకు సాధ్యంకాని విషయమని, అయితే స్వర్ణకారుల సంఘాలు కాని, వారి సహకార సంఘాలుగాని 14 కేరట్ల బంగారపు నగల తయారీలో తమ సభ్యులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టయితే ఏదో ఒక రకంగా ఆర్థిక సహాయం చేయవచ్చునని ఆయన వివరించారు.

సాధారణమైన నిపుణత్వంగల వ్యక్తి మామూలు ఏనిముట్లతోనే 14 కేరట్ల బంగారంతో కావలసిన నగలను తయారు చేయవచ్చునని పరిశోధనవల్ల తేలినట్టు ఆయన చెప్పారు.

శ్రీమతి తారకేశ్వరి సిన్హా సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—ఆత్యయిక పరిస్థితి ముగిసేవరకు ప్రజలు బంగారాన్ని కొనుగోలు చేయకుండావుండడానికి తీవ్రంగా ప్రచారం చేయాలని ఆర్థిక శాఖ ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరి సిన్హా నిన్న ఇక్కడ చెప్పారు

ఇలా చేసినట్టయితే మంచి ఫలితాలను సాధించవచ్చునని ఆమె చెప్పారు బంగారం వ్యామోహాన్ని ఎలా నివారించాలన్ని విషయాన్ని కంట్రోల్ బోర్డు మొదట పరిశీలించాలని ఆమె సూచించారు.

చౌకలో 14 కేరట్ల బంగారపు నగల తయారీ

బొంబాయి, ఫిబ్రవరి 4— తక్కువ బంగారాన్ని ఉపయోగించడం వల్ల నాణ్యం తగ్గిన రెట్టింపు సామాను తయారవడం వల్ల 14 కేరట్ల బంగారపు నగలు రెండు విధాలుగా చౌకగా వుంటాయని కంట్రోల్ బోర్డు అధికారి నిన్న ఇక్కడ చెప్పారు.

రాగితోను, వెండితోను పోల్చి చూసినప్పుడు బంగారం బరువు చాలా ఎక్కువయినందువల్ల 14 కేరట్ల ఆభరణాల తయారీలో ఎక్కువ మొత్తం రాగి, వెండి వినియోగించబడుతుంది.

దానివల్ల 21 కేరట్ల నాణ్యంతో పదితులాల బంగారంవల్ల నాలుగు నెక్‌లెస్‌లు తయారైతే 14 కేరట్ల నాణ్యంతో అదే రకపు నెక్‌లెస్‌లు రెట్టింపు తయారు కాగలవు. ఈ నెక్‌లెస్‌లకు ఆ నెక్‌లెస్‌లకు తేడా ఒక్క బరువులో మాత్రం వుంటుంది.

నిరుద్యోగులైన అయిదుగురు బంగారపు పనివారల మృతి

తిరుచిరాపల్లి, ఫిబ్రవరి 8— బంగారపు కంట్రోల్ ఉత్తరువు ఫలితంగా నిరుద్యోగులైన అయిదుగురు బంగారపు పనివారు తిండి లేక చనిపోయారని తిరుచ్చి జిల్లా బంగారపు పనివారల ప్రతినిధివర్గం నిన్న జిల్లాకలెక్టర్‌కు తెలియజేసింది.

యజమానులకు కార్మికులకు మధ్య ఒప్పందం

విజయనగరం అబ్దుల్ రవూఫ్ కంపెనీలో తిరిగి పనిప్రారంభం

విజయనగరం, ఫిబ్రవరి 8— అబ్దుల్ రవూఫ్ కంపెనీ యజమానులకు, కర్మకార సంఘానికి నేడు ఇక్కడ ఒక ఒప్పందం కుదిరింది. యజమానులు కంపెనీ మూసివేస్తామని యిచ్చిన నోటీసు ఉపసంహరించుకొని, కంపెనీ నడపడానికి అంగీకరించారు. కంపెనీకి ఏర్పడిన నష్టం నష్టినందున ఆరుగురు కార్మికులను రిట్రెంచి చేసినందుకు కార్మికసంఘం కూడా అంగీకరించింది.

రిట్రెంచి చేయబడిన కార్మికులకు అధికంగా పనివున్నరోజున, దినసరి కూలిపై పనిలోకి తీసుకోవడానికి యజమానులు అంగీకరించారు.

ఈ ఒప్పందంపై యజమానుల తరపున శ్రీ పి. హెచ్. కృష్ణమూర్తి, శ్రీ పి. యస్. హాదీ కార్మిక సంఘం తరపున అధ్యక్షుడు శ్రీ వేదుల జగన్నాథరావు, కార్యదర్శి శ్రీ మొదిలి సత్యం సంతకాలు చేశారు.

ఈ ఒప్పందంవల్ల కార్మికుల ఉపాధి లభిస్తున్నదని శ్రీ జగన్నాథరావు అన్నారు.

ఒప్పందం జరిగినందుకు కార్మిక సంఘం హర్షం వెలిబుచ్చింది.

గ్రామ ప్రాంతాలలో వైద్య సంస్థల గురించి పరిశీలన జరిపే నిమిత్తం ప్రస్తుతం ఇండియాలో పర్యటన జరుపుతున్న ఫోర్డ్ ఫౌండేషన్ ప్రతినిధులు నలుగురు ఫిబ్రవరి ఆరవ తేదీన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌ను కలుసుకొని దర్శనం జరిపినట్టు కలకత్తా వార్త.

సికిందరాబాద్‌లోని ప్రకాశంనగర్‌లో ప్రభుత్వోద్యోగుల స్టోర్స్‌కు మొన్న కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

పక్షం తర్వాత ప్రధానికి చేరిన ఉత్తరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—ఢిల్లీలో ప్రధాని పేరిట పోస్టు చేసిన ఒక ఉత్తరం 15 రోజుల తర్వాత శ్రీ నెహ్రూకు చేరింది.

అఖిలభారత కాంగ్రెస్ సేవాదళం నిర్వహించిన శిక్షణ శిబిరం ముగింపు రోజున జరిగే సభకు అధ్యక్షత వహించవలసిందిగా ప్రధానిని కోరుతూ దళం నిర్వాహకుడు శ్రీ ఎస్. వి. ఈశ్వరన్ ఈ లేఖను వ్రాశారు.

శ్రీ నెహ్రూ నేటి సాయంకాలం ఆ సభలో ప్రసంగిస్తూ, పోస్టల్ బట్వాడాలో జరిగిన జాప్యం ఫలితంగా తన కార్యక్రమాన్ని ఒకరోజు ముందు మార్చుకొనవలసి వచ్చినదని చెప్పారు.

దక్షిణాదిలో పెట్రోల్ శుద్ధికర్మాగారం

ప్రయివేటు రంగంలో స్థాపించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" వార్తాప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— షెల్ అంతర్జాతీయ సంస్థ సహకారంతో దక్షిణాదిన పెట్రోల్ శుద్ధి కర్మాగారాన్ని స్థాపించడానికి మద్రాసు నుంచి ఒక ప్రవేటు పారిశ్రామికవేత్త పంపిన దరఖాస్తును కేంద్రప్రభుత్వం, ఇంధనాల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నది.

షెల్ అంతర్జాతీయ సంస్థ ప్రధానాధికారి శ్రీ జాన్‌లాడన్ వచ్చేనెలలో ఇండియాను సందర్శించ నున్నారు. మద్రాసు పారిశ్రామికవేత్త ఈ కర్మాగార నిర్మాణాన్ని గురించి చాలా కాలం క్రితమే ప్రభుత్వానికి తెలియజేశారట. ప్రైవేట్ రంగంలో స్థాపించినట్టయితేనే విదేశ సహకారం లభించ గలదని ఆయన పేర్కొన్నారట. ఇది ప్రభుత్వ పారిశ్రామిక విద్యా తీర్మానానికి పూర్తిగా విరుద్ధమని ఇంధనాల మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది. మద్రాసు నుంచి వచ్చిన ప్రతిపాదన చాలా చవుకబారుగా వున్నదని, అయితే దక్షిణాదిలో ప్రభుత్వ రంగంలో పెట్రోల్ శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయడం అవసరమని ఈ శాఖ భావిస్తున్నది. ఇంధనాల మంత్రిత్వ శాఖ ఈ విషయంపై తన అభిప్రాయాన్ని ఒక నెల రోజులలో కేంద్ర మంత్రి వర్గానికి తెలియజేస్తుంది.

అలీన విధాన విశిష్టత

బందరులో డాక్టర్ కృష్ణారావు విశదీకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఫిబ్రవరి 8— విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ న్యాయ సలహాదారు డైరెక్టరు డాక్టర్ కె. కృష్ణారావు మొన్న ఇక్కడ తమ గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ భారతదేశ విదేశాంగ విధానాన్ని మార్చవలసిన అవసరముండదని చెప్పారు.

ఏదైనా మహోపద్రవం ఎదురైతే తప్ప ప్రస్తుత అలీన విధానాన్ని విడనాడ వలసిన ఆవశ్యకత లేదని కూడా ఆయన అన్నారు.

స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. వి. గోపాలరావు డాక్టర్ కృష్ణారావు గౌరవార్థం విందుచేశారు.

1914 సిమ్లా కన్వెన్షన్, మక్‌మాహన్ రేఖ విషయమై ఆయన సవిస్తరంగా వివరించారు. చారిత్రక ఆధారాలకు విరుద్ధంగా చైనావారు వాదిస్తున్నారని కూడా ఆయన అన్నారు.

మన అలీన విధానంవల్ల రెండు ప్రపంచ కూటాలనుంచి షరతులు లేకుండా సహాయాన్ని పొందగలుగుతున్నామని ఆయన చెప్పారు.

కొలంబో ప్రతిపాదనలు నూటికి 98 వంతులు మనకు అనుకూలంగా వున్నాయని, ఈ ప్రతిపాదనలను చైనా అంగీకరించదని పక్షంలో సంప్రతింపులు వుండవని కూడా డాక్టర్ కృష్ణారావు అన్నారు.

కాశ్మీర సమస్యను ప్రస్తావించి ప్లెబిసైట్ జరపడమనే ప్రసక్తి ప్రస్తుతానికి లేదని ఆయన అన్నారు.

శ్రీ గోపాలరావు వందన సమర్పణ జేశారు.

కాలింపాంగ్‌లోని పాఠశాల వ్యవహారాలు

చైనీస్ కాన్సల్ జోక్యానికి ఇండియా నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— కాలింపాంగ్‌లోని చుంగ్‌హ్వా పాఠశాల వ్యవహారాలలో కలకత్తాలోని చైనీస్ కాన్సల్ - జనరల్, కాలింపాంగ్‌లోని చైనా ప్రత్యేక ఏజన్సీ జోక్యం కల్పించుకొనడం అక్రమమని ఇండియా ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి తిరిగి తెలియజేసింది.

ఈ పాఠశాల నిర్వహణ అక్కడ నివసిస్తున్న చైనీయులకు సంబంధించిన వ్యవహారాన్ని నిన్న దీనిలో చైనా కాన్సల్ జనరల్ జోక్యం కల్పించుకొనరాదని ఇండియా ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ సమస్య స్థానిక కోర్టులోని న్యాయ చట్టాలకు అనుగుణంగా పరిష్కరించబడిందనికూడా ఇండియా ప్రభుత్వం తెలియజేసింది.

భారతీయ న్యాయస్థానాల అధికారాన్ని ఎవ్వరు ప్రశ్నించరాదనికూడా ఇండియా ప్రభుత్వం తన నోట్‌లో స్పష్టంచేసింది.

తవాంగ్‌లో చైనీయుల వల్ల కలిగిన నష్టం

నీఫా అధికారులచే అంచనాలు తయారీ

షిల్లాంగ్, ఫిబ్రవరి 8— నీఫాలోని తవాంగ్ ప్రాంతంలో చైనీయులు నష్టం కలిగించిన ఆస్తుల అంచనాలను నీఫా అధికారులు జాగ్రత్తగా తయారు చేస్తున్నారు.

ఆ ప్రాంతాన్ని ఖాళీచేసి వెళ్ళిన వారంతా తిరిగి తమ గ్రామాలకు రాగానే పది రోజులలో ఈ అంచనాలు తయారీ పూర్తి అవుతుంది.

చైనా దురాక్రమణవల్ల మొంపా జాతీయులకు ఎక్కువ నష్టం కలిగిందని గత వారంలో తవాంగ్ ప్రాంతంలో పర్యటించి వచ్చిన నీఫా స్పెషల్ కమిషనర్ ఖటింగ్ తెలియజేశారు.

కాని పర్వత గ్రామాలలోని ప్రజలు వారి వస్తువులలో ఎక్కువ భాగం సమయానికి లేకపోయినట్టయితే ఎక్కువ నష్టం సంభవించి వుండేదని ఆయన చెప్పారు.

గుంటూరులో జూద, వ్యభిచార గృహాలపై పోలీసుల దాడి

147 మంది అరెస్టు

గుంటూరు, ఫిబ్రవరి 8 — పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎ. నబి ఇటీవల పోలీసు ఇన్‌స్పెక్టర్స్, సబ్‌ఇన్స్పెక్టర్ల సహాయంతో పట్టణంలోపలి ప్రాంతాలలో దాడులు జరిపి వ్యభిచార నిరోధ చట్టం క్రింద 59 మందిని అరెస్టు చేశారు. వ్యభిచారులకు స్థావరం ఇచ్చినందుకు మరి కొందరిని కూడా అరెస్టు చేశారు.

పోలీస్ డిప్యూటి సూపరింటెండెంటు సిబ్బంది సహాయంతో జూద గృహాలపై దాడిచేసి 88 మందిని అరెస్టు చేశారు. ఏడు వందల రూపాయల నగదు వశం చేసుకొన్నారు.

లేగుంట పాడులో కాంగ్రెస్ కార్యకర్తపై అఘాయిత్యం

నెల్లూరు, ఫిబ్రవరి 8— ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలోని లేగుంటపాడు గ్రామంలో శ్రీ శివారెడ్డి, శేషారెడ్డి అనే కాంగ్రెస్ కార్యకర్తను కొట్టిన సమాచారం తెలియ వచ్చింది.

నెల్లూరునుంచి లేగుంటపాడుకు శ్రీ శేషారెడ్డి బస్సులో వచ్చారని, వెంటనే కమ్యూనిస్టులని చెప్పబడే నలుగురు వ్యక్తులు ఆయనను కర్రలతో కొట్టారని అంటున్నారు.

కొవ్వూరు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీనివాసులు ఆ గ్రామానికి వెళ్ళారు ఆయన కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హుబ్లీవద్ద రైలు క్రిందపడి ఇద్దరు స్త్రీల దుర్మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, ఫిబ్రవరి 8— మొన్న ఉదయం హుబ్లీ సమీపంలో రైలు ఇంజన్ క్రిందపడి ఇద్దరు స్త్రీలు మరణించారు. ఈ స్త్రీలు పొలం పరికోతకు వెళుతూ రైలు ఇంజను క్రింద పడ్డారు.

సాలుకు లక్ష టన్నుల దుక్కు ఇనుము ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని పబ్లిక్ రంగంలో స్థాపించడానికి పంజాబ్ ప్రభుత్వం నిశ్చయించినట్టు చండీఘర్ వార్త.

"యుద్ధ విరమణ వల్ల ఔదాసీన్యం తగదు"

కొలంబో ప్రతిపాదనలను చైనా ఇంకా ఆమోదించలేదని శ్రీమతి మీనన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—

ఉత్తర సరిహద్దులలో యుద్ధ విరమణను పురస్కరించుకొని ప్రజలు ఔదాసీన్యం వహించడం ప్రమాదకరమని, తనకు తెలిసినంత వరకు చైనీయులు ఇంకా కొలంబో ప్రతిపాదనలను ఆమోదించ లేదని విదేశ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న ఇక్కడ చెప్పారు.

స్థానిక వై. ఎం. సి ఎ. ఆధ్వర్యాన జరిగిన ఒక సభలో శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రసంగిస్తూ, కొలంబో ప్రతిపాదనలపట్ల చైనీయులు సుముఖంగా లేరని, ఇవి ఇండియాకే ఎక్కువ అనుకూలంగా వున్నట్టు వారు భావిస్తున్నారని అన్నారు.

ఇండియాకు సంబంధించినంత వరకు చర్చలు ప్రారంభించడానికి ముందు చైనాకూడా ఆరు ఆలీన రాజ్యాల ప్రతిపాదనలను మొత్తంగా ఆమోదించ వలసి వున్నట్టు స్పష్టం చేశామని, మనం ఈ షరతుకు కట్టుబడి వుంటామని ఆమె తెలియజేశారు.

ఉత్తర సరిహద్దులలో హిమాలయాలు మనకు పెట్టని గోడవంటివన్న అభిప్రాయాన్ని తొలగించుకొనాలని, మనం దురాక్రమణ పరుడైన పొరుగువాని ప్రక్కనే నివసిస్తున్నామన్న విషయాన్ని గుర్తించాలని ఆమె చెప్పారు.

చైనా-ఇండియా సరిహద్దు వివాదం విషయంలో ఆలీన రాజ్యాల వైఖరిని గురించి ఆమె ప్రస్తావిస్తూ, కొందరు బహిరంగంగా ఇండియాను సమర్థించారని, మరికొందరు పరోక్షంగా సమర్థించారని, అయితే చైనా దురాక్రమణను జరిపినదని ఎవరూ బహిరంగంగా చాటలేకపోయారని అన్నారు.

కొలంబోలో సమావేశమైన ఆరు ఆలీన రాజ్యాలు కూడా చైనాను దురాక్రమణదారువిగా గుర్తించకపోయినప్పటికి వారు చేసిన ప్రతిపాదనలను చూస్తే చైనాయే దురాక్రమణ జరిపినదన్న విషయం తేటతెల్లమవుతుందని ఆమె చెప్పారు.

విషవాయువువల్ల ముగ్గురి మృతి

వారణాసి సమీపంలో దుస్సంఘటన

వారణాసి, ఫిబ్రవరి 8—ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలో వున్న సాహూపూర్‌లోని సాహూ కెమికల్స్, ఫెర్టిలైజర్స్ కర్మాగారంలో సోడాయాష్ ఫ్యాక్టరీ బాయిలర్ లీక్ యిచ్చిన ఫలితంగా విషవాయువులు వెలువడి ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరి 27 మంది దాని ప్రభావానికి లోనై ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

కేరళలో పిచ్చికుక్క కాటుల కేసులు పెరిగినవని అధికారులు ప్రకటించినట్టు తిరువేంద్రం వార్త.



వర్గీకృత ప్రకటన

ప్రకటన

శ్రీకాకుళం జిల్లాలోని హిరమండలం పంచాయతీ ఏరియాలో 1963-64 సం॥కు రోజువారీ మార్కెటు, బస్సుస్టాండు ఫీజులు వసూలు చేసుకొనే హక్కు 1962-63 సం॥కు కంపోస్టు ఎరువు, కిరసనాయిలు వీధి దీపములు 16-2-63 వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గం॥కు పంచాయతీ కిరింగు రూమువద్ద బహిరంగముగా వేలము వేయబడును. పాట షరతులు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ఈ ఆఫీసు బిల్డింగు కట్టుటకు కావలసిన గుగ్గిలము కర్ర దూములు సప్లయి చేయగలవారు ఘనపరుడుగు ఖరీదు ఈ ఆఫీసుకు పై తేదీలోగా తెలియజేయవలెను

(సం.) కె. సి హెచ్. భూషణ్‌రావు,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు,
హిరమండలం, 2-2-1963.

టెండరు నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటీ 1963-64

మచిలీపట్నం మునిసిపాలిటీ 1963-64 సం. నకు కావలసిన పరిగడ్డి, జనపకట్టలు క్రింద నమోదు చేయబడిన ప్రకారముగా సరఫరా చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు ది. 22-2-63 వ తేదీ సాయంకాలము 3 గం.ల వరకు మునిసిపల్ కమిషనరుగారిచే గాని లేక వారిచే అధికార మియ్యబడిన వారిచేగాని మునిసిపల్ ఆఫీసులో తీసికొనబడును. ఆ దినముననే సాయంకాలము 3-30 గం. లకు అచ్చట హాజరైన టెండరుదారుల ఎదుట వచ్చిన టెండర్లు తెరువబడును. టెండరు షరతులు అర్జీదారులు చేసిన వారికివ్వబడును. ప్రతి టెండరుదారు పరిగడ్డికి రూ. 280. లు, జనపకట్టకు రూ. 216. లు రరావతు చెల్లించవలెను.

వ.నెం.	వస్తువు వివరములు	కావలసిన మొత్తం.
1.	పరిగడ్డి ఒకటవరకం పాలకుర్రల్లు మరియు సన్నాలు	1400. క్వింటాల్స్.
2.	జనపకట్ట : ఒకటవ రకం పువ్వుతో సహా :	240. "

(సం) మిర్జా అన్వర్ బేగ్
కమిషనరు మరియు మునిసిపల్ హెల్త్ ఆఫీసరు ఇన్‌చార్జీ.

టెండరు నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటీ

దిగువ పనులకు సీల్డు టెండర్ల నిర్ణీత ఫారములో 23-2-63 వ తేదీగాని అంతకు లోగా గాని 3 గంటల వరకు మునిసిపల్ ఆఫీసులో కమిషనర్ గారికి చేయలాగున కోరబడుచున్నవి. సదరు టెండర్లు కమిషనర్ గారిచేగాని, వారివల్ల అధికారము పొందిన వారిచేగాని అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు మునిసిపల్ ఆఫీసులో హాజరైన టెండరుదార్ల ఎదుట తెరవబడును. టెండర్లు అంగీకరించుటకు గాని ఏ టెండరుగాని, అన్ని టెండర్లుగాని ఎట్టి కారణములు లేకుండగనే నిరాకరించుటకు కౌన్సిలు వారికి అధికారము కలదు. టెండరు ఫారమునకు ఒక్కొక్క అంశమునకు మునిసిపల్ ట్రెజరీలో రు. 2-04 ఖరీదు చెల్లించి 21-2-63 సాయంత్రం 4 గంటలవరకు మునిసిపల్ యింజనీరు ఆఫీసులో పొందవచ్చును. పనులకు సంబంధించిన స్పెసిఫికేషను, ఇతర వివరములు ఆఫీసు వేళలలో మునిసిపల్ యింజనీరు, సివిల్ ఆఫీసులో చూచుకొనవచ్చును.

పని వివరము.	కంట్రాక్టు మొత్తం.	టెండరు డిపాజిట్టు.
1. మునిస

ప్రచ్ఛన్న యుద్ధ స్వరూపంలో మార్పు

పశ్చిమ రాజ్యాలు, కమ్యూనిస్టు కూటాల విభేదాల ఫలితమని శ్రీ నెహ్రూ వివరణ

ఈ స్థితిలో అలీనవిధానమే సరిఅయినదని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—

కమ్యూనిస్టు రాజ్యాల కూటంలోను, పశ్చిమ రాజ్యాల కూటంలోను తీవ్రమైన విభేదాలు సంభవించిన కారణంగా ప్రపంచంలో నేడు కొనసాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధ స్వరూపం మారిపోతున్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ తెలియజేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు సేవాదళం అధికారుల సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు.

ఈ సందర్భంలో ఆయన మింకా ఇలా అన్నారు :

"రష్యా, చైనాల మధ్య విభేదాలు తీవ్ర తరంగావున్నప్పన్ను విషయం సుస్పష్టమే. ఆ విధంగానే పశ్చిమ రాజ్య కూటంలో కూడా విభేదాలు తలయెత్తుతున్నవి.

ఇవి ఇలావుండగా అమెరికా, రష్యాల మధ్యగల విభేదాల పరిష్కారానికి తగుకృషి జరుగుతున్నది.

"పై విషయాలను పరిగణనలోకి తీసుకున్నట్లయితే, ప్రపంచంలో పరస్పరం ఎదుర్కొంటున్న ఈ రెండు పెద్ద రాజ్య కూటాలు ప్రస్తుతం మార్పుకు లోనవుతున్నవని చెప్పాలి.

"చైనా ఇండియాపై దాడి చేసినప్పుడు, రష్యా ఈ తరుకు సుముఖత్వాన్ని ప్రదర్శించలేదన్న విషయం సుస్పష్టం. రష్యా, చైనాలు మిత్ర దేశాలయినప్పటికి, భారత, చైనా సరిహద్దు సమస్య మనకు రష్యాతో గల స్నేహానికి విఘాతాన్ని కలుగజేయలేదు.

"శీఘ్రంగా మారిపోతున్న ప్రపంచ రాజకీయాలపరిస్థితిని సదా మనం గమనిస్తూవుండాలని కోరుతున్నాను.

"అలీనవిధానం సరిఅయినదని కాలమే ఋజువు చేయగలదు. అందుచేత మనం ఈ విధానాన్ని కొనసాగించాలి.

"నేటి సంక్షోభ పరిస్థితిలో చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికి కొన్ని దేశాలు మనకు సహాయం చేస్తున్నందుకు వారికి మనం కృతజ్ఞతలు తెలియజేయాలి.

"అనంతరమనుకున్నంతవరకు మన మిత్ర రాజ్యాలనుంచి సహాయాన్ని పొందడానికి మనం సిద్ధంగా వున్నాము. అయితే మనం విదేశ సహాయంపైననే ఎక్కువగా ఆధారపడడం సముచితం కాదని హెచ్చరిస్తున్నాను.

"భారతదేశ రక్షణ స్వదేశ ప్రజలపైననే ఆధారపడి వున్నదని గుర్తించాలి.

"మన మిత్రరాజ్యాల నుంచే సహాయాన్ని కోరడంలో తప్పు లేదు. ఆ సహాయాన్ని పొందడానికి మన అలీన విధానం ఎంతమాత్రం అడ్డురాదు. కాని ఇతరుల సహాయంపైననే ఎక్కువగా ఆధారపడడం మాత్రం పూర్తిగా పొరపాటు."

చైనావారి యుద్ధ నిరమణ గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి, ఇలా అన్నారు:

"నిపాలో గత నెల్లాందు 8 వ తేదీ తత్పూర్వ చైనా వారు దురాక్రమణ జరిపిన అన్ని ప్రాంతాల నుంచి ఇప్పుడు ఉపసంహరించుకున్నారు. కాని లేవు వారేమి చేయగలరో ఎవ్వరికీ తెలియదు. అందుచేత మనం సదా అప్రమత్తులమై వుండాలి.

"రక్షిత కృషి విషయంలో మన సైనిక దళాలకు అవసరమైన సాధన సామగ్రిలో చాలభాగం మనదేశంలోనే తయారు చేసుకొనడానికి సాధ్యమైనంతవరకు ప్రయత్నించాలి ఈ విషయంలో దేశం తప్పక స్వయం సమృద్ధం కావాలి.

"సైనికబలం, ఆర్థికాభివృద్ధి ఒక దానితో ఒకటి పరస్పర సంబంధాన్ని కలిగి వున్నాయి. దేశం పారిశ్రామికంగాను, వ్యావసాయికంగాను అభివృద్ధి చెందని పక్షంలో సైనికంగా పటిష్ఠం కావడమనేది దుర్లభం.

"అమెరికా, సోవియెట్ యూనియన్‌లు ప్రపంచంలో బలమైన దేశాలుగా పరిగణించబడుతున్నాయి.

"ఆ దేశాలు నేడు పటిష్ఠంగా వుండడానికి అక్కడి ప్రజల అశేష కృషి ప్రధాన కారణమని గుర్తించాలి.

"చైనీస్ దురాక్రమణను ప్రతిఘటించడానికి ఎట్టి కృషి చేయకుండా కేవలం దురాక్రమణను గురించి, గగ్గోలు పెట్టే వారు వీరికి వారనే చెప్పవలసి వుంటుంది. కాని నేడు కావలసింది చిత్త స్థైర్యం. కష్టించి పని చేయడం అత్యవసరమని గుర్తించాలి.

"చైనా దురాక్రమణ సంఘటనవల్ల దేశంలో అద్భుతంగా సమైక్యం సాధింపబడింది. ఈ సమైక్యం ఇలాగే వుండాలని ఆశిస్తున్నాను. అనైక్యత కంటే పేరొక శత్రువులేదు. ఈ శత్రువు చైనా కంటె పెద్ద శత్రువు."

పౌర రక్షణ చర్యలు

దేశంలో పౌరరక్షణకై గైకొనవలసిన చర్యల అవసరాన్ని గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి పౌర రక్షణ కార్యక్రమాలను శాస్త్రీయ పద్ధతులలోను, ప్రణాళికాబద్ధంగాను నిర్వహించాలని చెప్పారు. పౌర రక్షణ కార్యక్రమాలలో కేవలం కందకాలను త్రవ్వడం వల్లనే లాభం లేదని, ఈ విషయంలో ఇతర విధాలయిన చర్యలను గైకొనాలని అన్నారు.

వివిధ రాష్ట్రాల నుంచి పౌర రక్షణ సేవా దళాలకు చెందిన 76 మంది ప్రదేశ్ అధికారులు ఈ శిక్షణ శిబిరానికి వచ్చారు.

వ్యవసాయ వస్తువుల ధరల సలహా సంఘం

ఏర్పాటు చేయాలని నిపుణుల సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 — వ్యవసాయ వస్తువుల ధరలపై ప్రత్యేక సలహాసంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రణాళికా సంఘంలోని వ్యవసాయ నిపుణుల సంఘం, కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేసినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

రైతులకు సరసమైన ధరలు గిట్టుబాటు కావడానికై ఈ సలహా సంఘం వ్యవసాయ వస్తువుల ధరలను, ఇతర వస్తువుల మార్కెట్ ధరలతో సరిపోల్చి పరిశీలించాలని, ఎప్పటి కప్పుడు వ్యవసాయ వస్తువుల జరిగే స్థలాన్ని, తేదీలను ఆర్థిక, సాంఘిక ధరల విషయమై ప్రభుత్వానికి తగు సిఫారుసులు చేయాలని నిపుణుల సంఘం సూచించింది.

ప్రపంచ వాణిజ్య సభ

త్వరలో సమితిచే జెనీవాలో ఏర్పాటు

న్యూయార్క్, ఫిబ్రవరి 7—ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన వాణిజ్య మహాసభకు ఏర్పాటు చేయడానికి 30 రాజ్యాల సభ్యులతో నియమించిన సన్నాహాల కమిటీవారు ఏడు అంశాల ఎజెండాపై ఆర్థిక, సాంఘిక మండలికి ఒక నివేదికను సమర్పించారు.

కిందటి డిసెంబర్‌లో జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం ప్రకారం ఈ వాణిజ్య సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభ ఆర్థిక, సాంఘిక వేట్‌గా పరిశీలనకు హాజరు కావలసిన వారు మిలటరీ సర్వీస్‌లో చేరినందువల్ల ఆటంకం కలిగిన వారికి ప్రవేశం దక్కుం మునవలా యివ్వడానికి కూడా అనుమతించారు.

రక్షణనిధికి విరాళ లివ్వడంలో కూడా తామెవ్వరికి తీసిపోమని విద్యార్థులు నిరూపించారు.

దాదాపు 5,000 మంది విక్రమ్ యూనివర్సిటీ విద్యార్థులు స్నాతకోత్సవానికి హాజరు కాకుండానే డిగ్రీలను తీసుకొని దాని ద్వారా పొదుపు అయిన సొమ్మును జాతీయ రక్షణ నిధికి విరాళంగా సమర్పించారు.

ఢిల్లీలో ఒక పాఠశాలవారు జాతీయ రక్షణ నిధికి 30,000 రూపాయల సొమ్మును వసూలు చేశారు.

ఈ సంవత్సరం ఈ పాఠశాలలలో బహుమతులు-పొందినవారు తమ బహుమతుల సొమ్మును విరాళంగా ఇచ్చారు.

మధ్యప్రదేశ్ లోని జుక్రూ అనే గ్రామంలో ప్రాథమిక పాఠశాల పిల్లలు ఆదివారంనాడు వరి పొలంలో పనిచేయడం ద్వారా సంపాదించిన 27 రూపాయల సొమ్మును రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు

న్యూఢిల్లీలోని 15 కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు యమునపై వంతెన నిర్మాణం పందర్భంలో కూలీలుగా పని చేయడం ద్వారా సంపాదించిన సొమ్మును విరాళంగా సమర్పించారు.

కురుక్షేత్ర యూనివర్సిటీకి చెందిన లెక్చరర్లు, విద్యార్థినులు జవాన్‌ల కోసం ఉన్ని దుస్తులను తయారు చేయగలమని వాగ్దానం చేశారు. వారు తయారుచేసిన కొన్నిదుస్తులను కొరియారిగా జవాన్‌లకు పంపారు.

దేశమంతట విద్యార్థినులు సర్పింగ్, అల్లిక మొదలైన పనులతో పాల్గొంటున్నారు. కొన్ని ప్రాంతాలలో విద్యార్థినులు సైనికుల క్యాంటీన్‌లను నిర్వహిస్తున్నారు

రక్షణ పరికరాల ఉత్పత్తి కర్మాగారాలు

నిర్మాణంలో కొన్ని ప్రాథమిక సూత్రాలను పాటిస్తున్నట్టు శ్రీ రఘురామయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి —7

రక్షణ పరికరాల ఉత్పత్తి కర్మాగారాలను కొన్ని సూత్రాలను అనుసరించి స్థాపించడం జరుగుతుందని కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడిక్కడ చెప్పారు.

భూసహతి, విద్యుచ్ఛక్తి, నీరు, సాంకేతిక నిపుణత్వం, ముడిపదార్థాలు, ఆనుబంధ పరిశ్రమల స్థాపనకు అవకాశాలు మొదలైనవి ఈ సూత్రాలలో ఉన్నవని. దేశంలో కొత్తగా ఎక్కడయినా రక్షణ పరికరాల ఉత్పత్తి కర్మాగారాన్ని నిర్మించదలచినప్పుడు ఈ విషయాల నన్నింటిని పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ప్రస్తుతం కొత్తగా స్థాపించ దలచిన పరిశ్రమలకు కొన్ని ప్రాంతాలను పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు.

రాజకీయమైన ఒత్తిడికి లొంగి మాత్రం ఏదైనా ఒక ప్రాంతంలో పరిశ్రమలను స్థాపించడం జరగదని, జాతీయ దృక్పథంతోనే పరిశ్రమల స్థాపన జరగుతుందని ఆయన వివరించారు.

రక్షణ పరికరాల ఉత్పత్తికి ప్రయివేటు ప్రభుత్వరంగాల నుంచి సహాయాన్ని స్వీకరించడానికి కూడా సిద్ధంగా వున్నామని ఆయన అన్నారు.

విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, మనకు సాంకేతిక నిపుణులు తక్కువుగావున్న పరిశ్రమల విషయంలో విదేశ సహకారాన్ని పొందుతున్నామన్నారు. దీనివల్ల అభివృద్ధిచెందిన దేశాలతోపాటు మనమూ పురోగమించడానికి వీలుకలుగుతుందని ఆయన చెప్పారు.

శాస్త్రీయరంగంలో నిపుణులు ఎక్కడ వున్నా వారి మేధస్సును వినియోగించుకొనడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు.

విదేశాలనుంచి సహాయం పొందడానికి మన విదేశాంగ విధానం అడ్డురావడం లేదని అడుగగా అటువంటిదేమీలేదని, మన దేశానికి అలీన విధానమే సరి అయినదని, ఆ విధానాన్ని విమర్శించినవారుకూడా నేడు అంగీకరిస్తున్నారని ఆయనవివరించారు.

శ్రీ రఘురామయ్య నేడు నగరంలోని డిఫెన్స్ ఎలక్ట్రానిక్ లేబరేటరీని దర్శించారు.

రక్షణ శాఖ శాస్త్రీయ సలహాదారుడు శ్రీ భగవంతంకూడా ఆయనవెంట వున్నారు.

అయిదు రోజులపాటు కృష్ణా, గుంటూరు జిల్లాలలో జరిపిన పర్యటనలో తాను ఇదివరకు ఎన్నడూ ఎరుగనటువంటి ఆదరాభిమానాలను ప్రజలు వ్యక్తంచేశారని శ్రీ రఘురామయ్య అన్నారు.

కెనడాలో వచ్చే సాధారణ ఎన్నికలు

ప్రచారంలో అమెరికా - కెనడా సంబంధాలు ప్రధాన సమస్య కాగలదట

న్యూయార్క్, ఫిబ్రవరి 7— కెనడాలో డిఫెన్ బేకర్ ప్రభుత్వం పతనమైన దృష్ట్యా, త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలలో కెనడా - అమెరికా సంబంధాలు ప్రధాన సమస్యకాగలదని ఇక్కడ భావిస్తున్నారు.

కెనడాలో సాధారణ ఎన్నికలు వచ్చే ఏప్రిల్ 8 వ తేదీన జరుగనున్నవి. మాజీ ప్రధానమంత్రి శ్రీ డిఫెన్ బేకర్ పక్షం వచ్చే ఎన్నికలలో అమెరికా వ్యతిరేక ప్రచారం ప్రాతిపదికపై పోటీ చేయగలదని కూడా భావిస్తున్నారు.

న్యూయార్క్ కొటేషన్

న్యూయార్క్, ఫిబ్రవరి 7 —

ఓపెనింగ్ ...	34.64
క్లోజింగ్	34 60

భారత విద్యార్థిలోకం అసమాన త్యాగనిరతి

— దేశరక్షణ కృషిలో వారి ముందంజ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—

దేశ రక్షణ కృషిలో విద్యార్థిలోకం అగ్రగామిగా వున్నట్టు వివిధ ప్రాంతాలనుంచి చేరిన వార్తలు తెల్పుతున్నవి.

మాతృ దేశ పరిరక్షణలో నిరుపమాన త్యాగాలు చేయడానికి విద్యార్థులు తమ దృఢ సంకల్పాన్ని ప్రకటించినట్టు దేశమంతట నుంచి ఇక్కడికి వార్తలు అందాయి.

జాతీయ యువజన దళాలలో చేరవలసిందిగా ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తికి విద్యార్థి లోకం నుంచి అమితమైన ఆదరణ లభించింది. ఈ విషయంలో జాదవ్‌పూరు యూనివర్సిటీ విద్యార్థులు ఆదర్శ ప్రాయులు కాగలిగారు. ఆ యూనివర్సిటీలో మూడు వేలమంది విద్యార్థులు నిత్యం నైనిక శిక్షణ పొందుతున్నారు. ఈ నైనిక శిక్షణకు ఒక్కరు కూడా గైర్ హాజర్ కాకుండా అందరు క్రమశిక్షణతో ప్రతిదినం తరగతులకు హాజరౌతున్నారు.

కేరళలో ఎన్. సి. సి. బలాన్ని నూటికి నూరు వంతుల పరకు పెంచడానికి చర్యలను తీసికొన్నారు. అందుకు కావలసిన సౌకర్యాలను కూడా కల్పిస్తున్నారు. కేరళ యూనివర్సిటీవారు బాలురకు ఎన్. సి. సి. శిక్షణను నిర్బంధం చేశారు. బాలికలు కూడా ఎన్. సి. సి. శిక్షణ పొందడానికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు.

మిలిటరీ సర్వీసులో చేరే విద్యార్థులకు అదనపు సౌకర్యాలను కల్పించడం ద్వారా పంజాబ్ యూనివర్సిటీవారు మార్గదర్శకులైనారు. మిలిటరీ సర్వీసులో చేరినందువల్ల చదువులకు భంగం కలిగిన విద్యార్థులకు పరీక్షలకు హాజరుకావలసిన అవసరం లేకుండా ప్రత్యేక సంఘం విచారణపై డిగ్రీలను ప్రదానం చేయాలని కూడా వారు నిశ్చయించారు.

ప్రీయూనివర్సిటీ విద్యార్థులలో ప్రయివేట్‌గా పరీక్షకు హాజరు కావలసిన వారు మిలిటరీ సర్వీస్‌లో చేరినందువల్ల ఆటంకం కలిగిన వారికి ప్రవేశం దక్కుం మునవలా యివ్వడానికి కూడా అనుమతించారు.

రక్షణనిధికి విరాళ లివ్వడంలో కూడా తామెవ్వరికి తీసిపోమని విద్యార్థులు నిరూపించారు.

దాదాపు 5,000 మంది విక్రమ్ యూనివర్సిటీ విద్యార్థులు స్నాతకోత్సవానికి హాజరు కాకుండానే డిగ్రీలను తీసుకొని దాని ద్వారా పొదుపు అయిన సొమ్మును జాతీయ రక్షణ నిధికి విరాళంగా సమర్పించారు.

ఢిల్లీలో ఒక పాఠశాలవారు జాతీయ రక్షణ నిధికి 30,000 రూపాయల సొమ్మును వసూలు చేశారు.

ఈ సంవత్సరం ఈ పాఠశాలలలో బహుమతులు-పొందినవారు తమ బహుమతుల సొమ్మును విరాళంగా ఇచ్చారు.

మధ్యప్రదేశ్ లోని జుక్రూ అనే గ్రామంలో ప్రాథమిక పాఠశాల పిల్లలు ఆదివారంనాడు వరి పొలంలో పనిచేయడం ద్వారా సంపాదించిన 27 రూపాయల సొమ్మును రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు

న్యూఢిల్లీలోని 15 కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు యమునపై వంతెన నిర్మాణం పందర్భంలో కూలీలుగా పని చేయడం ద్వారా సంపాదించిన సొమ్మును విరాళంగా సమర్పించారు.

కురుక్షేత్ర యూనివర్సిటీకి చెందిన లెక్చరర్లు, విద్యార్థినులు జవాన్‌ల కోసం ఉన్ని దుస్తులను తయారు చేయగలమని వాగ్దానం చేశారు. వారు తయారుచేసిన కొన్నిదుస్తులను కొరియారిగా జవాన్‌లకు పంపారు.

దేశమంతట విద్యార్థినులు సర్పింగ్, అల్లిక మొదలైన పనులతో పాల్గొంటున్నారు. కొన్ని ప్రాంతాలలో విద్యార్థినులు సైనికుల క్యాంటీన్‌లను నిర్వహిస్తున్నారు

గుంటూరు ఓంకార క్షేత్రంలో ఉత్సవాలు

గుంటూరు, ఫిబ్రవరి 8—గత నెల 30వ తేదీనుంచి అరవ తేదీవరకు ఓంకారక్షేత్రంలో 29 వ శ్రీరామనామ సప్తాహం, 33 వ "శ్రీరామ నామ సంకీర్తన సంఘం" వార్షికోత్సవం వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంలో పురాణ పఠనం, పండిత గోష్ఠులు, ఉపన్యాసాలు, హరికథలు మొదలైన కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణం

ప్రారంభానికి పూర్వం సమగ్ర పరిశీలన అవసరమని కేంద్ర సంస్థ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— నీటి పారుదల విద్యుచ్ఛక్తి పథకాల నిర్మాణం ప్రారంభించడానికి ముందు వాటిని గురించి సమగ్రమైన దర్యాప్తు జరపడం ముఖ్యమని కేంద్ర జల, విద్యుత్ సంస్థ అభిప్రాయపడింది.

ఈ విషయమై తన సభ్యుల సహకారంతో వివరంగా ఒక కార్యక్రమం తయారు చేయాలని ఈ సంస్థ నిశ్చయించింది. ప్రతి రాష్ట్రంలోను ఈ దర్యాప్తు సంఘం ఏర్పాటు కావాలని ఈ సంస్థ సూచించింది. మూడు రోజులపాటు జరిగిన కేంద్ర జల విద్యుత్ సంస్థ 35 వ వార్షిక సమావేశం నిన్నటితో ముగిసింది.

నీటిపారుదల, జల, విద్యుత్ వనరులను జాతీయ స్థాయిని అంచనా వేసే సమస్యలు ప్లానింగ్ కమిషన్‌కు చెందిన వనరుల సంఘానికి బదిలీ చేయాలని ఈ సమావేశం నిర్ణయించింది.

పూనాలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధన సంస్థలో, "సెంట్రల్ ఎలక్ట్రానిక్ విభాగం" ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను వెంటనే అమలు జరపాలని కూడా ఈ సంస్థ సిఫార్సు చేసింది.

ఈ సమానేశ సమయంలో జల, విద్యుత్ సంస్థ పరస్పర విరోధం, విద్యుచ్ఛక్తి పరస్పర సమస్యలపై ప్రత్యేకంగా చర్చలు జరిపింది.

ప్రజలలో సమైక్యం

సాధించడానికి కాంగ్రెస్‌వాదులు కృషిచేయాలని ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—వివిధ సమాజాలు రాష్ట్రాలు, భాషా వర్గాల ప్రజలమధ్య సమైక్యం సాధించడానికి కాంగ్రెస్ వాదులు కృషి చేయాలని ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

మధ్యప్రదేశ్ అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీకి ఆయన ఒక సందేశాన్ని పంపుతూ, ప్రజలలో సమైక్యమే దేశం బలానికి ప్రాతిపదికనని జ్ఞప్తినందుచుకొనాలని చెప్పారు.

ఉత్తర సరిహద్దులలో చైనీయుల దురాక్రమణ పరిణామంగా మనం తీవ్ర పరిస్థితిని ఎదుర్కొన వలసి వచ్చినదని, ఈ దురాక్రమణను ప్రతిఘటించడానికి దేశం అంతా ఒకటై నిలచినదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సంస్థను, దేశాన్నికూడా పటిష్ఠవంతం చేయడానికి క్రమశిక్షణతో కార్యక్రమాలను నిర్వహించడం అవసరమని ఆయన చెప్పారు.

రష్యా పెట్రోలు

దిగుమతికి నేపాల్ యోచన

ఖట్మండూ, ఫిబ్రవరి 7 — ప్రస్తుతం దేశంలో ఏర్పడిన పెట్రోలు కొరతను తొలగించడానికి రష్యా నుంచి పెట్రోలు దిగుమతికి నేపాల్ ప్రభుత్వం యోచిస్తున్నది.

దేశంలో కిరసనాయిలును, పెట్రోలును వంటింటి చేయడానికి ఒక కేంద్రాన్ని నెలకొల్పాలని, దాని నిమిత్తం సాధ్యమైనంత త్వరగా రష్యా నుంచి దిగుమతి చేసుకొనాలని కూడా నేపాల్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఇండియాలో ఆత్మయిక పరిస్థితి ఏర్పడినందున, అక్కడి నుంచి పెట్రోలు దిగుమతులకు కొంత ఇబ్బంది ఏర్పడడం సహజమని, అందువల్ల పెట్రోలువాడకాన్ని నేపాల్ తగ్గించుకోవాలని ఒక అధికారి అన్నారు.

అయితే, నేపాల్‌కు పెట్రోలు సప్లయి లను ఇండియా ప్రభుత్వం తగ్గించ లేదని అక్కడినుంచి వస్తున్న వార్తలు తెలియజేస్తున్నాయి.

అంతేకాక, ఒక వర్గానికి తన పెట్రోలు దిగుమతులకు విదేశీమారకాన్ని చెల్లిస్తున్న ఇండియా నేపాల్‌కు ఎగుమతి చేసే పెట్రోలుకుమాత్రం రూపాయి కరెన్సీనే తీసుకుంటున్నది.

నదీజలాల సమస్యపై మహారాష్ట్రతో కేంద్రమంత్రి చర్చలు

బొంబాయి, ఫిబ్రవరి 7— గుల్జారీ కమిషన్ నివేదిక దృష్ట్యా కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ సమస్యపై, కేంద్ర ప్రభుత్వానికి, మహారాష్ట్ర ప్రభుత్వానికి మధ్య రేపు ఉన్నత స్థాయిలో చర్చలు ప్రారంభం కానున్నవి.

ఈ చర్చలలో పాల్గొనే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి వర్గానికి నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నాయకత్వం వహిస్తారు. నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ అలగేశన్, ఏడుగురు సీనియర్ అధికారులు ఈ ప్రతినిధి వర్గంలో వుంటారు.

మహారాష్ట్ర ప్రతినిధివర్గానికి ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ నాయకత్వం వహిస్తారు. స్టేట్ మంత్రి శ్రీ ఎస్. టి. పవార్, ఆర్థిక మంత్రి శ్రీ యస్. జి. బార్వే నీటి పారుదలశాఖ ఉపమంత్రి శ్రీ మధు నూదన్ వైరేలేలు దీనిలో వుంటారు.

ఈ చర్చలు శనివారం కూడా కొనసాగగలవు.

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధివర్గం ఈ సందర్భంలో ఎలాంటి ప్రతిపాదనలు చేయనున్నదీ తమకు తెలియదని రాష్ట్ర మంత్రివర్గం ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

చాంగ్‌పాయ్ పర్వతశ్రేణి

తమకు చెందినట్టిదేనని చైనా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— చాంగ్‌పాయ్ పర్వతశ్రేణి చైనా టూ భాగంలో వున్నట్టుగా ఇటీవల పెకింగ్ ప్రభుత్వం "చైనా మిస్టోరియల్"లో ప్రచురించింది. ఈ పర్వత శ్రేణిమీ సోవియెట్ యూనియన్ టూ భాగంలో వున్నట్టుగా సోవియెట్ అట్లాసులు పేర్కొన్నవి.

చాంగ్‌పాయ్ పర్వత ప్రాంతంలో చైనా కొత్తగా రోడ్లను నిర్మించినట్టు చైనాలోని రోడ్ల నిర్మాణ కార్యక్రమ పరిశీలన సంఘం చేసిన సర్వే ద్వారా ఇటీవల తెలియవచ్చింది.

ఖర్మా, లావోస్, వియత్‌నామ్, దక్షిణ కొరియా, సోవియట్ యూనియన్, కొబర్, మంగోలియా, కాశ్మీర్ పరిసరాల ప్రాంతాలలో దళాలకు సర్వే కార్యక్రమాలను ప్రభుత్వం తన పృథివీ కేంద్రీకరించినదని ఈ సర్వేద్వారా తెలియవచ్చింది.

"దేశంకోసం సర్వస్వం త్యాగం చేయండి"

ఆత్యయిక స్థితిలో బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని శ్రీ సంజీవయ్య ఉద్బోధ

క్లిష్ట పరిస్థితి తొలగిన దనుకోవడం పొరపాటు కాగలదని శ్రీ రఘురామయ్య హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి, ఫిబ్రవరి 7—

ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిలో ప్రజలు దేశభక్తి పూరితులై చిత్తశుద్ధితో తమ బాధ్యతలను నిర్వహించాలని అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఇక్కడ ఉద్బోధించారు.

మొన్నరాత్రి ఇక్కడ రణరంగ చౌకవద్ద ఏర్పాటయిన బహిరంగ సభలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ, చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన ఆత్యయిక పరిస్థితిని గురించి వివరించి, తమ బాధ్యత నిర్వహణలో ధైర్య సాహసాలను, త్యాగాన్ని ప్రదర్శించ వలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

మా జీ మంత్రి పల్లారు బసవరాజు ఈ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కంచెర్ల సుబ్బనారాయణ బృందం వారి నాదస్వరంతో సభ ప్రారంభమైంది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. చక్రధర్ సభికులకు స్వాగతం చెప్పారు.

యుద్ధ సమయంలో ప్రధానిగా ఉండడానికి నెహ్రూ సమర్థులు కారన్న విమర్శనలను గురించి శ్రీ సంజీవయ్య సభలో ప్రస్తావిస్తూ, అటువంటి విమర్శలు హాస్యాస్పదమైనవని, ప్రస్తుత పరిస్థితులలో ఈ విధమైన విమర్శలు సాగించడం మంచిది కాదని అన్నారు.

శ్రీ నెహ్రూ భారతదేశ నాయకుడే కాక, ప్రపంచంలోని గొప్ప నాయకులలో ఒకరని, ఆయన తనకు, దేశానికి చేదు, ప్రతిష్ఠలు తేవడమే కాకుండా, ప్రపంచానికి ఉత్తమమైన సేవ చేస్తున్నారని ఆయన చెప్పారు.

శ్రీ నెహ్రూ యుగ పురుషుడని దేశ సేవకు ఏ రూపంలో నైనా కృత నిశ్చయంతో కృషి చేయడానికి ప్రతివారు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ సంజీవయ్య ఉద్ఘాటించారు.

మనం మన కాళ్ళపై నిలబడే శక్తి సంపాదించుకోవాలని, దేశం కోసం అవసరమైన సర్వత్యాగాలు చేయడానికి సిద్ధంగా వుండాలని ఆయన అన్నారు.

శ్రీ రఘురామయ్య ప్రసంగం

కేంద్ర రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఈ సభలో మాట్లాడుతూ, క్లిష్ట పరిస్థితి అంతమైనదని అనుకోవటం పొరపాటన్నారు.

మనం సర్వసన్నద్ధులం కాకపోయినచో చైనావారు తిరిగి మన భూభాగం ఆక్రమించు కొనవచ్చునని, అందువల్ల ఈ విషయంలో మనం చాలా జాగ్రత్తగా వుండాలని ఆయన హెచ్చరించారు.

ఈ క్లిష్టపరిస్థితిలో ఐక్యం అత్యంత ప్రధానమైనదని మన విధులను మనం సక్రమంగా నిర్వర్తించాలని ఆయన ఉద్బోధించారు.

ప్రారంభంలో పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ తన్వా శ్రీరాములు శ్రీయుతులు సంజీవయ్య, రఘురామయ్య గార్లకు పురపాలక సంఘం తరపున పౌర సన్మాన పత్రాలు సమర్పించారు.

జిల్లా, తాలూకా, పట్టణ, మండల కాంగ్రెస్ సంఘాలు, తదితర సంస్థలు, ట్రేడ్ యూనియన్‌లు కూడా వారికి స్వాగత పత్రాలు సమర్పించినవి.

అంతకు ముందు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, శ్రీ కొత్త రామమూర్తి, శ్రీ వి. బి. రాజగార్లను జిల్లా కాంగ్రెసు కార్యాలయం నుంచి, సభా వేదిక వరకు ఊరేగింపుతో తీసుకొని వచ్చారు.

ఉదయం శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యగార్లకు, స్థానిక సభ్యులలో సన్మానం జరిగింది.

[illegible] ఆధ్వర్యంలో శ్రీ [illegible], [illegible], శివరామయ్య [illegible] స్వాగత పత్రాలు సమర్పిస్తూ ఆత్యయిక జనరల్ పదవిని రద్దు చేయాలన్న ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

విద్యార్థులకు ఉద్బోధ

అనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య, స్థానిక వి.ఎస్.ఆర్. కళాశాలలో 45 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన "డాక్టర్ వి. ఎస్ కృష్ణ మెమోరియల్ నూన్ రెసిడెంట్ స్టూడెంట్ సెంటర్"కు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ, ప్రజా స్వామ్య విధానాలను గురించి కూలంకషంగా తెలుసుకోవాలని, లేనిచో ప్రమాదమని అన్నారు.

మన పూర్వీకుల అధికారమ పరిణామంగా సాధింపబడిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనడం ప్రస్తుత తరం వారి విధి అని ఆయన ఉద్ఘాటించారు.

కళాశాల పాలకవర్గం వారు తనకు సమర్పించిన స్వాగత పత్రానికి శ్రీ రఘురామయ్య సమాధానం చెబుతూ, [illegible] నైనిక బలాన్ని పటిష్ఠ చేసుకో [illegible] ఎవరూ మనలను గౌరవించరని అన్నారు.

కార్యదర్శి శ్రీ ఎన్. వెంకట రావు వందన సమర్పణ చేశారు.

రష్యంలో 17 ప్రాంతాలు రక్షితప్రదేశాలుగా నిర్ణయం

అనుమతిలేనిదే ఎవరూ అక్కడికి పోరాదని ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వు

("

ధరవరలు

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 8— విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్పత్తిదారుల నుంచి కొను గోలుచేయు టోకు ధరలు. ఒక క్వింటాల్ : 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు.

ధాన్యం

నంబర్లు: విజయవాడ	రు.	—
	కొత్తవి	36-00
కాకినాడ	పాతవి	—
	కొత్తవి	34-53
అక్కుళ్ళు: విజయవాడ	పాతవి	—
	కొత్తవి	32-25
తాడేపల్లిగూడెం	పాతవి	—
	కొత్తవి	30-26
,, కాకినాడ	పా॥	—
	కొత్తవి	31-99
,, అముదాలవలస	కొత్తవి	31-00
సన్నకృష్ణకాటుకలు :		
తాడేపల్లిగూడెం	పాతవి	—
	కొత్తవి	32-89
సన్నాలు : అముదాలవలస	పాతవి	—
	కొత్తవి	32-33
మొలకొలుకులు : నెల్లూరు		35-30

మిల్లు బియ్యం

నంబర్లు విజయవాడ	రు.	76-25
సన్నాలు అముదాలవలస	కొత్తవి	53-40
అక్కుళ్ళు : విజయవాడ	పాతవి	—
	కొత్తవి	49-25
,, తాడేపల్లిగూడెం		—
	కొత్తవి	48-65
,, కాకినాడ	పాతవి	—
	కొత్తవి	47-21
,, అముదాలవలస	కొత్తవి	50-39
సన్నకృష్ణకాటుకలు :		
,, తాడేపల్లిగూడెం		54-05
నంబర్లు కాకినాడ :		58-94
,, చిత్తూరు		77-78
మొలకొలుకులు : నెల్లూరు		57-56

వేరుశెనగ

కాయలు విజయవాడ	రు.	62-00
,, నంద్యాల	రు.	57-50
,, ఆదోని		56-62
,, విజయనగరం		58-49
పప్పు విజయవాడ		83-50
,, నంద్యాల		77-50
,, ఆదోని		74-50
,, విజయనగరం		80-00
మానె విజయవాడ		161-00
,, నంద్యాల		153-00
,, ఆదోని		153-70
,, విజయనగరం		160-00

అపరాలు

కందులు : విజయవాడ		38-00
,, గుంటూరు		41-00
,, అముదాలవలస		43-01
మినుములు: విజయవాడ		68-00
,, గుంటూరు		64-00
,, అముదాలవలస		53-78
పెసలు: విజయవాడ		40-00
,, గుంటూరు పచ్చివి		44-00
,, అముదాలవలస		43-01
శనగలు: విజయవాడ		49-50

జొన్నలు

అనంతపురం	తెల్లవి	33 00
నంద్యాల	పచ్చవి	26-00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	రు.	54-00
మూడవరకం అనకాపల్లి		47-20
మొదటిరకం చిత్తూరు		66-66
మూడవ రకం ,,		56-66

జీడిపప్పు

మోరి :		
అమెరికన్ రకం	రు.	477-27
,, దేశవాళి		418-18
,, బద్దలు		372-73
,, ముక్కలు		295-45

మిర్చి

దేశవాళి	గుంటూరులో :	—
జి. 2. రకం	గుంటూరు	245-00
జి. 2.రకం	,,	220-00

నెయ్యి

	వల్నాడు	దేశవాళి
గుంటూరులో	520-00	530-00

కొబ్బరికాయలు

	వెయ్యింటికి ధరలు కొత్తవి	పాతవి
విజయవాడ :	రు. 190-00	225-00
పాలకొల్లు :	,, 170-00	220-00
రాజమండ్రి :	,, 155-00	205-00

పసుపు

దుగ్గిరాలలో : కొమ్ములు		146-67
కాస్పూరు		148-37
కడపలో : కొమ్ములు		134-00
దుంపలు		83-13

జనపనార

విజయనగరం మొదటిరకం		64-30
రెండవరకం		58-94
మూడవరకం		50-91
అముదాలవలసలో మొదటిరకం		60-00
రెండవరకం		57-33
మూడవరకం		50-66

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అన్నామలై యూనివర్శిటీకి చెందిన పోర్టునోవో పరిశోధన కేంద్రాన్ని మెరైన బయోలజీలో ఉన్నత, శిక్షణ పరిశోధనల నిర్వహణకు కేంద్రంగా నిర్ణయించింది.

తెనాలిలో శ్రీ సంజీవయ్య పర్యటన విశేషాలు

కార్మికసంఘాలచే బ్రహ్మాండమైన ఊరేగింపు

తెనాలి, ఫిబ్రవరి 8—కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య, కేంద్ర రక్షణ పరికరాల శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇటీవల ఇక్కడకు వచ్చినప్పుడు వివిధ కార్మిక సంఘాలవారు జిల్లా కాంగ్రెస్ భవనానికి వెళ్ళి స్వాగతం చెప్పి పురవీధులగుండా ఊరేగింపు జరిపారు.

ఊరేగింపులో పట్టణ సైకిల్‌రిక్షా రవాణా యూనియన్, రిక్షాట్రెయిర్లు, మునిసిపల్ కార్మిక యూనియన్, తాపీపని వారి సంఘం వగైరా సంఘాలకు చెందిన నాలుగు వేల మంది పాల్గొన్నారు.

అనంతరం రణరంగ చౌక్‌లో బహిరంగ సభ జరిగింది. నాయకులను కార్మిక సంఘాల ప్రతినిధులు పుష్పమాలాలంకృతులను చేశారు.

తెనాలి వగైరా కార్మిక సంఘంవారు శ్రీ సంజీవయ్యకు 116 రూపాయలు సమర్పించారు. శ్రీ గడ్డం సాధు శ్రీ సంజీవయ్యకు ఖద్దరు వస్త్రాలు సమర్పించారు.

కార్మిక సంఘాల తరపున శ్రీ కోటగిరి వీరయ్య కాంగ్రెసు అధ్యక్షునికి వినతి పత్రం సమర్పించారు.

తాళ్ళరేవు

రక్షణ నిధికి తాళ్ళరేవు పంచాయతీ సమితిలో 6,4535రూపాయల 38 నయా పైసలు నగదు, 31 గ్రాములు బంగారం సమర్పించారు.

శ్రీయుతులు పొన్నాడ పేరయ్య (తాళ్ళరేవు) 15 వందల రూపాయలు, రేమెళ్ళ తిరుపతిరావు ఎం.ఎల్.ఎ. పెరివెల వెంకటకొండయ్య (మల్లవరం), వెన్నెత్పపాలేశ్వరరాజు(పటవల),గంధివీరభద్రరావు(మండేరు) ఒక్కొక్కరు 1116 రూపాయల చొప్పున ఇచ్చారు.

సమితిలోని వివిధ గ్రామాలవారు ఈ క్రింది విధంగా విరాళం ఇచ్చారు: చేదువాడ 433 రూపాయలు. చొల్లంగి 311రూపాయలు, చొల్లంగిపేట 62 రూపాయలు, దుగ్గుదుర్రు 4,441 రూపాయలు, గురజనాపల్లి 3,685 రూపాయలు,ఇంజరం 2,067 రూపాయలు, అయితపూడి 643 రూపాయలు, కాజులూరు 4,122 రూపాయల 17 నయాపైసలు,కోలంక 4,200 రూపాయలు,కోరంగి 685 రూపాయలు, కొవ్వూరు 1,925 రూపాయలు కొవ్వాడలో 146 రూపాయల 50 నయాపైసలు, సేకరించారు.

కుమ్మేరు 4,914 రూపాయల 50 నయాపైసలు, పి. మల్లవరం 2,943 రూపాయలు, మండేరు 3,187 రూపాయల 50 నయాపైసలు, నడకుదురు 916 రూపాయలు, నీలపల్లి 1,095 రూపాయల 50 నయాపైసలు, పల్లిపాలెం 1 318 రూపాయలు, పటవల 4,130 రూపాయలు పిల్లంక 1,549 రూపాయల 14 నయాపైసలు, రేపూర్‌లో 140 రూపాయలు సమర్పించారు.

పోలేకుర్రులో 8,767 రూపాయల 37 నయాపైసలు, కోల 1,968 రూపాయలు, సుంకర పాలెం 696 రూపాయల 50 నయాపైసలు, తనుమళ్ళ 590 రూపాయలు, తూరంగి 1,087 రూపాయలు, పుప్పాంగల 1,800 రూపాయలు, పుప్పుమిల్లి 398 రూపాయలు. లచ్చిపాలెంలో 150 రూపాయలు సమర్పించారు. చిల్లరగా వసూలుచేసిన మొత్తం 6,138 రూపాయల 18నయాపైసలు.

కూచిపూడి

కృష్ణా జిల్లా కూచిపూడి బ్లాకులోని వివిధ గ్రామాలలో రక్షణ నిధికి ఈ క్రిందివిధంగా విరాళాలు ఇచ్చారు:

మల్లంపల్లి 1,751 రూపాయలు, కోసూరు 8,935 రూపాయలు,కాజ 4,303 రూపాయలు పెదముత్తేవి 4,174 రూపాయలు, అవురుపూడి 759 రూపాయలు, కొండవరం1,508 రూపాయలు, చినముత్తేవి 546 రూపాయలు, మంత్రిపాలెం 1,485 రూపాయలు, విడుమోలు 1,380 రూపాయలు, తాడేపల్లి 762 రూపాయలు, ఘంటసాలపాలెంలో 1,1982 రూపాయలు సమర్పించారు.

కొత్తపల్లి 2,660 రూపాయల 36 నయాపైసలు, కొడాలి 5,273 రూపాయలు, చినకళ్ళేపల్లి 1,209 రూపాయలు, శ్రీకాకుళం 4,364 రూపాయల 62 నయాపైసలు,తెలుగుపాలెం 1501 రూపాయలు, బార్లపూడి 1,431 రూపాయల 50 నయాపైసలు,పేముల పల్లి 1057 రూపాయలు, గూడపాడు 1101 రూపాయలు, అయ్యంకిలో వెయ్యి రూపాయలు సమర్పించారు.

మొత్తం 1,5695 రూపాయల 23 నయాపైసలు, భట్లపెనుమర్రు 7001 రూపాయలు. పెదపూడి 1,737 రూపాయలు, యర్రవపూడి 572 రూపాయలు, అయినంపూడి 401 రూపాయలు, కూచిపూడి 408 రూపాయల 22 నయాపైసలు సమర్పించారు.

పెడపనగల్లు 9,659 రూపాయలు. మదిపట్ల రెండు వందల రూపాయలు. ఘంటసాలలో 7,865 రూపాయల 75 నయాపైసలు సమర్పించారు.



రాజమండ్రి తాలూకా రజక సేవా సంఘం ప్రథమ మహాసభ ఈ నెల ఒకటవ తేదీన కొంతమూరులో జరిగిన సందర్భంలో తీసిన చిత్రం

గ్రామపంచాయతీలకు శిస్తువసూలుఅధికారం

వాటిసామర్థ్యాన్నిబట్టి పరిశీలించవచ్చునని శంఖవరంలో మంత్రి శ్రీ చెన్నారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాకినాడ, ఫిబ్రవరి 8—

భూమిశిస్తు వసూలు, న్యాయ పంచాయతీల నిర్వహణను గ్రామ పంచాయతీలకు అప్పగించ వచ్చునని, అయితే పంచాయతీల సామర్థ్యాలపై ఆధారపడి ఈ అధికారాలను దఖలు పరచడం జరుగుతుందని రాష్ట్ర ప్రణాళికా మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి శంఖవరంలో శ్రీమతి పర్వత సుబ్బాయమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి శంఖుస్థాపనచేస్తూ చెప్పారు.

రాష్ట్ర ప్రణాళికా శాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఇటీవల శంఖవరం వచ్చిన సందర్భంలో పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పర్వత వెంకట నరసింహారావు స్వాగతం యిచ్చారు.

శ్రీమతి పర్వత సుబ్బాయమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి మంత్రి శంకుస్థాపన చేస్తూ, ఈ ఆరోగ్య కేంద్రానికి పదివేల రూపాయలు నగదును, రెండు ఎకరాల భూమిని విరాళంగా యిచ్చినందుకు అభినందించారు. శ్రీ పర్వత సత్యనారాయణమూర్తి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు 15 వేల రూపాయలు భూరి విరాళం యిచ్చినందుకు కూడా వారి ఉదార స్వభావాన్ని మంత్రి కొనియాడారు.

సమితి అధ్యక్షులు శ్రీ పర్వత వెంకట నరసింహారావు మంత్రికి ఒక మెమొరాండం సమర్పిస్తూ అన్నవరంకు ప్రస్తుతం వున్న రహదారి ప్రజలకు అందుబాటులో లేదని, కాగా శంఖవరం, ఒరిగంటివారిపాలెం నుంచి కొత్త రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయాలని అభ్యర్థించారు.

రక్షణ నిధికి 36 లక్షల రూపాయలు సమర్పించినందుకు తూర్పు గోదావరి జిల్లా ప్రజలను ఆయన అభినందించారు.

గొల్లప్రోలు సమితిలోని ఎ. మల్లవరం గ్రామంలో వెలసిన నాగస్వరూప శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారిని మంత్రి దర్శించారు.

ఈ సందర్భంలో ఆయన చేత్రోలు నుంచి ఎ. మల్లవరంకు నాలుగు మైళ్ళ రహదారి నిర్మాణాన్ని మంజూరు చేశారు.

బెండపూడి రాక

రాష్ట్ర ప్రణాళికా మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మొన్న బెండపూడిలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, గ్రామీణ స్వయంపోషక సేవాదళాలు, క్రెడిట్ బ్యాంకులు ఏర్పాటుద్వారా గ్రామీణప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి సాధించడం సాధ్యపడగలదని చెప్పారు.

ఈ బహిరంగ సభకు పరిషత్తు చైర్మన్ శ్రీ తోట రామస్వామి అధ్యక్షతవహించారు. సమితి అధ్యక్షులు శ్రీ వై. వసంతు మంత్రికి స్వాగత పత్రం సమర్పిస్తూ సమితి తరపున 1,116 రూపాయలు విరాళంగా ప్రకటించారు.

ఇంతకుపూర్వం ఈ సమితి తరపున 31 వేల రూపాయలు విరాళంగా సేకరించారు.

మెట్ట ప్రాంతాలలో వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి హెచ్చు నిధులను కేటాయించాలని శాసన సభ్యులు శ్రీ ఆర్. వి. వి. ఎస్. కృష్ణమరాజు బహదూర్ అభ్యర్థించారు.

రాష్ట్ర పంచాయతీ మండలి సభ్యురాలు శ్రీమతి కంటిపూడి కమలాదేవి, శ్రీమతి కె. మంగాయమ్మ ప్రసంగిస్తూ దేశ రక్షణ కృషిలో మహిళలు ముందంజ వేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ లక్ష్మన్నదొర వందన సమర్పణ చేశారు.

ఇంతకుపూర్వం మంత్రి శ్రీ చెన్నారెడ్డి కోటనందూరు సమితి నిబ్బంది క్వార్టర్సుకు శంకుస్థాపన చేశారు. ఈ క్వార్టర్స్ నిర్మాణానికి 56,700రూపాయలువ్యయమవుతుంది. మెట్ట తాలుకాలలోని పంచాయతీ సమితులు చేస్తున్న కృషిని మంత్రి ప్రసంసించారు.

సమితి అధ్యక్షులు శ్రీ సి. హెచ్. చిన నారాయణమూర్తి మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. ఈ సందర్భంలో ఆయన సమితి తరపున 5,580 రూపాయల నగదు, మూడు ఉంగరాలు, ఒక బంగారు గాజును రక్షణ నిధికి సమర్పించారు.

శ్రీ గాదే అచ్చిరాజుగారు రెండు రూపాయల నోట్లతో ఒక హారాన్ని మంత్రికి సమర్పించారు. ఈ హారంలో మొత్తం రెండు వందల రూపాయలు వున్నాయి.

మెట్ట ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలను గురించి మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ తోట రామస్వామి, జిల్లా కలెక్టరు డాక్టర్ రామ్, కె వేపా, శాసన సభ్యులు శ్రీ ఆర్. వి. వి. ఎస్. కృష్ణంరాజు బహదూర్, జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ టి విశ్వేశ్వరరావు ప్రభృతులతో చర్చించారు.

కడప జిల్లా ప్రజారోగ్య శాఖ ఉద్యోగుల సంఘ కార్యవర్గం ఎన్నిక

కడప, ఫిబ్రవరి 8—కడప జిల్లా ప్రజారోగ్య శాఖ ఉద్యోగుల సంఘం ఇటీవల ఇక్కడ శ్రీ సి. వి శ్రీరాములు నాయుడు అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది కార్యవర్గాని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు ఎం. జోసెఫ్ (అధ్యక్షుడు) ఎం. నారాయణరెడ్డి (ఉపాధ్యక్షుడు) శ్రీ టి. నాగిరెడ్డి (కార్యదర్శి) శ్రీమతి యస్. మహాలక్ష్మమ్మ (కోశాధికారి).

చీరాలలో శ్రీ ఎం. ఎన్. రాయ్ వర్ధంతి సభ

మానవత సిద్ధాంతంపై పలువురి ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఫిబ్రవరి. 8—ఎం. ఎన్. రాయ్ తొమ్మిదవ వర్ధంతి సభ ఇటీవల శ్రీ చిలంకూరి రామారెడ్డిగారి అధ్యక్షతన ఇక్కడ పట్టణ రాడికల్ హ్యూమనిస్టు అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగింది.

శ్రీ ఎన్. వి. బ్రహ్మంగారు శ్రీ రాయ్ జీవిత విశేషాలను వివరిస్తూ ప్రసంగించారు.

శ్రీ రావిపూడి వెంకటాద్రిగారు శ్రీ రాయ్ తత్త్వశాస్త్రాన్ని గూర్చి ప్రసంగిస్తూ, నేచ్చా విహార, సత్యాన్వేషణ, హేతుబద్ధమైన నీతి, స్వజనాత్మకమైన సంకల్పం, సహకారభావం వంటి మానవ సహజ లక్షణాలను రాడికల్ హ్యూమనిజం అనే ఒక తాత్విక సిద్ధాంతంలోనికి శ్రీ రాయ్ సమన్వయపరిచారనీ, ఆయన ప్రాచీన నీతి తత్త్వాన్ని ఆధునిక భౌతికవాదంలో మేళవించి గలిగారని చెప్పారు.

ఈ తత్త్వశాస్త్ర మొక్కటే అంధకార పూరితమైన నైతిక దుస్థితితో క్రుంగిపోతున్న మానవాళికి ఆశాజ్యోతి కాగలదని వారు ఉద్ఘాటించారు.

శ్రీ రాజారెడ్డిగారు కూడా ప్రసంగించారు.

ఆకాశవాణి

ఆదివారం, ఫిబ్రవరి 10

(శక 1884 మాఘ 21)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 భక్తిరంజని, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ప్రత్యేక వార్తా ప్రసారం, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శకలు, 7-45 త్యాగరాజకృతి సమామ్నాయం. 8-00ఆంగ్లమున వార్తలు, 8-15 ఫిల్మ్ సంగీతం, 8-30 పాలవెల్లి, పిల్లల కార్యక్రమం, మ॥ 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుంచి రిలే), 1-50 తెలుగులో వార్తలు. 3-00 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం (హైదరాబాద్ నుంచి రిలే) సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 వాద్య బృందం, 8-00 హైదరాబాద్ ఎ వలె, 10-00 సంగీతామృతం ఎమ్. ఎల్. వసంతకుమారి, 10-30హైదరాబాద్ ఎ వలె,10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-05 వాద్య సంగీతం, 7-35 గోటు వాద్యం : నిలయ విద్వాంసుడు. 8-00 మధురగీతం, 8-15 కె ఆర్. గణపతి : వేణువు, చిత్తూర్ గోపాలకృష్ణన్ : వయొలిన్, బిందేంద్రం కృష్ణన్ : మృదంగం. మ॥ 12-30 కీర్తన మాల, 1-00 హిందూస్థానీ సంగీతం ఎమ్. జనార్దన్ : సితార్, 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి, 2-30 ఎస్. వి. కృష్ణమూర్తి, 3-00 తండ్రులు, కొడుకులు రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (తెలుగు). సా॥ 5-30 కె. ఎస్. వెంకటరామన్, 7-30 ఎమ్. కె కల్యాణకృష్ణ భాగవతార్ : వీణ. 8-00 శిర్కాళి ఎస్. గోవిందరాజన్, 9-30 ప్రహ్లాద చరిత్ర హరికథ.పి. సరస్వతీబాయ్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1.420 కిలో సై)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి, 8-00 ఆంగ్లమున వార్తలు. 8-15 మద్రాస్ ఎ వలె, మ॥ 10-45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం, నిర్వహణ : పి. ధనలక్ష్మి. 11-30 కళారంగం మలయాళ కదంబ కార్యక్రమం, 1-00 వాద్యగోష్ఠి. 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మధురగీతం. సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 ఆంగ్లమున వార్తలు, 6-05 మద్రాస్ ఎ వలె, 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, (ఆంగ్లము) 6-35 కదంబం, 7-00 తెలుగులో వార్తలు 7-15 క్లారినెట్ : నిలయ విద్వాంసుడు, 8-00 మద్రాస్ ఎ వలె, 8-55 నేటి విశేషాలు (ఢిల్లీ నుంచి రిలే), 9-00 ఆంగ్లమున వార్తలు. 9-45 పాశ్చాత్య సంగీతం, 10 35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4,990 కిలో సై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె, 8-15 ఇ. నాగరాజు నేతి శ్రీరామశర్మ : వయొలిన్, ఎ. వెంకటేశ్వరరావు : మృదంగం. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీత్ : మధుర మణి అయ్యర్, 2-20 హైదరాబాద్ ఎ వలె. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 వాద్య బృందం, 8-00 హైదరాబాద్ ఎ వలె, 10-00 సంగీతామృతం ఎమ్. ఎల్. వసంతకుమారి, 10-30హైదరాబాద్ ఎ వలె,10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులోవార్తలు, 7-20 సంగీత శకలు, 7-45 శైలజా మహాబలేశ్వర్‌కర్ : ఖయాల్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హైదరాబాద్ బి వలె,8-45 పిల్లలకు పాటలు, మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1-50 తెలుగులో వార్తలు, 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక సుగమ్ సంగీత్, 2-20 బాల వినోదం (పిల్లల కార్యక్రమం), 3-00 మల్లేశ్వరి రేడియో సంక్షిప్త శబ్దచిత్రం. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 7-00 తెలుగులో వార్తలు. 7-45 హైదరాబాద్ బి వలె, 8-00 చిత్రసీమ. 8-40 శైలజామహాబలేశ్వర్‌కర్ : ఖయాల్, 8-55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు, 9-45 సుగమ్ సంగీత్ : దేశభక్తి పాటలు, 10-00 శైలజామహాబలేశ్వర్‌కర్ : ఖయాల్, 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి



రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో ఏలూరులో జరిగిన సాయుధబలాల పెరేడ్‌ను కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్ పరిశీలించినప్పటి చిత్రం

నెల్లూరులో 22 లక్షలతో కొత్త ఆసుపత్రి నిర్మాణం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిచే శంకుస్థాపన

శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారిచే మూడు లక్షల విరాళం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, ఫిబ్రవరి 8—

సోషలిస్టు సమాజ లక్ష్యాన్ని సాధించడానికి, ఆర్థిక అసమానతలను తగ్గించడానికి, ప్రజలు పన్నుల భారాన్ని మోయక తప్పదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ హెచ్చరించారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి దుర్గమిట్టవద్ద శంకుస్థాపన చేస్తూ ఈ హెచ్చరిక చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలకు ఒక డ్రాఫ్టును శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి (మహమ్మదాపురం) ముఖ్యమంత్రికి అందజేశారు.

ఈ కొత్త ఆసుపత్రిని 22 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నెల్లూరుకు ఉత్తరంగా దుర్గమెట్టవద్ద ఇందుకు 50 ఎకరాల భూమిని సేకరించారు. ప్రస్తుతం 200 పడకలు గల ఆసుపత్రిని నిర్మిస్తారు. అయితే 600 పడకల గల ఆసుపత్రి నిర్మాణాన్ని ఉద్దేశించి పథకాలు రూపొందించారు.

ఈ ఆసుపత్రికి అనుబంధంగా వైద్య కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని ఆ పథకంలో సూచించారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగిస్తూ సోషలిస్టు తరహా సమాజ లక్ష్యాన్ని సాధించడానికి ప్రజలు పన్నుల భారాన్ని మోయాలని అన్నారు.

ఈసారి అదనంగా విధించే పన్నులను భాగ్యవంతులపైనే వుండవచ్చునని కూడా ఆయన సూచన ప్రాయంగా చెప్పారు.

అయితే ఏవిధంగా పన్నులను విధించేది ఆయన స్పష్టంగా పేర్కొనలేదు.

ఈ విషయంలో తమకు స్పష్టమైన అభిప్రాయం లేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన పిదప ఆయనతో సంప్రదించి. మంత్రివర్గం ఒకనిర్ణయానికి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి దానధర్మాలను చూచి భాగ్యవంతులపట్ల తమకుగల అభిప్రాయాలను మార్చుకొంటున్నామని సమాజంలో ధనికుల నిర్వహించవలసిన పాత్ర ఎంతో వున్నదని గుర్తిస్తున్నామని ఆయన అన్నారు.

నెల్లూరులో వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలనే విజ్ఞప్తిని ప్రస్తావించి, డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ సిఫారసు ననుసరించి 50 లక్షల జనాభాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని, మన రాష్ట్రంలో ఈ లక్ష్యాన్ని మించి వైద్య కళాశాలలను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.

కొత్తగా వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడం లీలువడదని ఆయన అన్నారు.

ప్రస్తుతం వున్న కళాశాలలకు అవసరమైన సాధన సంపత్తిని సమకూర్చాలని యోచిస్తున్నామని ఆయన చెప్పారు.

భవిష్యత్తులో నెల్లూరులో వైద్య కళాశాల ఏర్పాటుచేయు విషయం ప్రభుత్వం పరిశీలించ గలదని, అయితే, ఇందుకు ప్రైవేటు వ్యక్తులనుంచికూడా మంచి ప్రోత్సాహం లభించాలని ఆయన చెప్పారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ ఆసుపత్రి నిర్మాణానికి భూమి విరాళమిచ్చిన శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారి దాతృత్వాన్ని అభినందించారు. ఆసుపత్రి వార్డుల నిర్మాణానికి శ్రీ తిక్కవరపు రామిరెడ్డి, శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారలు సహాయపడాలని శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి ప్రసంగిస్తూ వైద్య విద్యార్థులకు స్వల్పకాలిక తరగతులను ఏర్పాటు చేయడానికి తాము ప్రతికూలరమని చెప్పారు.

శ్రీ తిక్కవరపు రామిరెడ్డి ప్రసంగిస్తు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పడకల సంఖ్యను పెంచాలని అభ్యర్థించారు.

శాసనసభ్యులు శ్రీ ఆనం సంజీవరెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. భూరి విరాళం యిచ్చినందుకు శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారిని ఆయన అభినందించారు.

శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారు తమ యావదాస్తిని సంఘ శ్రేయస్సుకు వినియోగించాలని యోచిస్తున్నారని కూడా ఆయన వెల్లడించారు.

ప్రస్తుతం నెల్లూరులో వున్న ఆసుపత్రి స్థానే కొత్త ఆసుపత్రి నిర్మించడం అవసరమని వైద్యశాఖ డైరెక్టరు శ్రీ అబ్దుల్ ఖాదర్ చెప్పారు.

నెల్లూరు జిల్లా వైద్యాధికారి డాక్టరు సి. వి. ఎతిరాజులు నివేదికను సమర్పించారు.

శాసన మండలి సభ్యులు డాక్టరు ఎం. వి. కృష్ణారెడ్డి వందన సమర్పణ చేశారు.

పుదుచ్చేరి లీడ్ కమిషనర్ ఫిబ్రవరి 15 వ తేదీన రాష్ట్ర శాసన సభ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

మార్కాపురం సెకండరీ స్కూల్ సైన్సు విభాగం

జిల్లాపరిషత్తు చైర్మన్‌చే శంకుస్థాపన

మార్కాపురం, ఫిబ్రవరి 8 — స్థానిక పరిషత్ హయ్యసెకండరీ స్కూల్‌కు చెందిన సైన్సు బ్లాకునకు కర్నూల్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ ఉత్సవానికి స్థానిక అధికార, అనధికార ప్రముఖులు అనేకులు హాజరైనారు.

ఈ సందర్భంలో పాఠశాల ఆవరణలో జరిగిన సభకు ప్రదేశ్ కాంగ్రెస్ అర్గనైజర్ శ్రీ శీలం సిద్ధారెడ్డి (ఎం. ఎల్. సి.) అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానాధ్యాయులు శ్రీ డి. అబ్రహాం, పాఠశాల కార్యదర్శి శ

ఆఫ్రో - ఆసియన్ సమైక్య సాధన మహాసభ :

రాజకీయ సంఘం సభనుంచి ఇండియా వాకౌట్

కొలంబో పథకాన్ని ఆమోదించాలని చైనాను కోరే తీర్మానం ఉపసంహరణకు నిరసనగా

మోషి, ఫిబ్రవరి 8—

ఆఫ్రో-ఆసియన్ సమైక్య సాధన మహాసభ రాజకీయ సంఘం సమావేశం నుంచి భారతీయ ప్రతినిధి వర్గం నిన్న "వాకౌట్" చేసింది

ఈ మహాసభ తుది తీర్మానాన్ని రూపొందించే సందర్భంలో తాము ప్రతిపాదించిన తీర్మానాన్ని ఉపసంహరించినందుకు నిరసనగా భారతీయ ప్రతినిధివర్గం ఈ చర్య గైకొన్నది.

భారత-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో సభ చేసిన ప్రతిపాదనలను "ఎట్టిమినహాయింపులు లేకుండా మొత్తంగా" చైనా ఆమోదించాలని కోరుతూ ఇండియా ప్రతినిధివర్గం ప్రతిపాదించిన తీర్మానాన్ని రాజకీయ సంఘం నుంచి ఉపసంహరించారు

ఆ సభ నుంచి నిష్క్రమించిన వెంటనే భారతీయ ప్రతినిధివర్గ సభ్యుడు డాక్టర్ శ్రీ గోపాల్ సింగ్ ఇలా చెప్పారు:

"ఇండియా తీర్మానం వివాదాస్పదమైనదని, వివాదాస్పదమైన సమస్యలను ఈ మహాసభ చర్చించదని, అందువల్ల తాము ఈ తీర్మానాన్ని ఉపసంహరింప చేస్తున్నామని రాజకీయ సంఘం అధ్యక్షుడు టాంగ్ సీకా ప్రతినిధి బోకామునాంకా అన్నారు"

చైనా ప్రతినిధి వర్గం వత్తిడి ఫలితంగా తీర్మానాన్ని ఉపసంహరించడం జరిగిందని భారతీయ ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ శమన్‌లాల్ చెప్పారు.

[illegible] సమస్యలను తీర్మానాలలో [illegible] ఆఫ్రో-ఆసియా సమైక్య సాధన మహాసభ అధ్యక్షుడు అస్కార్ కాంబోనా తనతో చెప్పారని రాజకీయ సంఘం సమావేశంలో మునాంకా పేర్కొన్నారని శ్రీ శమన్‌లాల్ చెప్పారు.

ఆఫ్రో-ఆసియన్ సమైక్య సాధన సంస్థ నుంచి ఇండియా వైదొలగుతున్నట్టు ఈ "వాకౌట్" వల్ల భావించ వచ్చునని ఆయన అన్నారు.

"ఈ సంస్థ నాశనమైనది. ఇండియా లేకుండా ఆఫ్రో-ఆసియన్ సమైక్య సాధన సంస్థ మనజాలదు"అని ఆయన ఉద్ఘాటించారు.

ఇండియా ప్రతినిధివర్గం "వాకౌట్"పై మహాసభ సెక్రెటేరియట్‌లో సీనియర్ సభ్యుడు ఒకరు వ్యాఖ్యానిస్తూ 12 దేశాల ప్రతినిధి వర్గాల నాయకులతో ఏర్పడిన కార్యవర్గాన్ని సంప్రతించకుండా భారతీయ తీర్మానాన్ని ఉపసంహరించే అధికారం మునాంకాకు లేదని అన్నారు.

భారతీయ తీర్మానాన్ని ఉపసంహరించుకొనాలా అని మునాంకా ప్రశ్నించినప్పుడు సమావేశంలో కొంత సేపు అంతర్మౌనం పాటించిన తర్వాత కొంతమంది ఔను అని అన్నారు.

వెంటనే శ్రీ చామన్ లాల్ దానికి అభ్యంతరం తెలియజేయగా, ఈ తీర్మానం "సాధారణకర్ష" కు దారి తీస్తుందని, అందువల్ల మహాసభ కాలం వృథా కాగలదని మునాంకా సమాధానమిచ్చారు.

ఈ సమస్యపై ఎవరితో నైనా వాదించడానికి తాను సిద్ధంగా వున్నానని శ్రీ శమన్ లాల్ అన్నారు.

ఇండియా తీర్మానాన్ని ఉపసంహరించుకొనవలసిందిగా మునాంకా వత్తిడి చేయగా కోరుతూ ఇండియా ప్రతినిధివర్గం రాజకీయ సంఘంలో ఒక తీర్మానం ప్రతిపాదించింది.

సంపూర్ణ నిరాయుధీకరణకు కృషి జరుగుతుండగా ఏ దేశం కూడా అణ్వస్త్రాన్ని ఉత్పత్తి చేయకుండా తగు చర్యలు తీసుకొనాలని కోరుతూ భారత ప్రతినిధివర్గం సభ్యుడు శ్రీ వి. ఎస్. ఆర్. చారి మరొక తీర్మానంలో సూచించారు.

విలాస వస్తువులపై అమ్మకంపన్ను రేటు హెచ్చింపు

రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశ నిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 8— ఇటీవల ఢిల్లీలో జరిగిన రాష్ట్రఆర్థిక మంత్రుల సమావేశంలో అమ్మకంపన్ను రేట్లపై తీసికొన్న నిర్ణయాన్ని మహారాష్ట్రప్రభుత్వ ప్రతినిధి నిన్న ఇక్కడ వివరించారు.

అన్నిరాష్ట్రాలలో ఒకే విధమైన అమ్మకం పన్ను రేట్లను విధించాలన్న నిర్ణయాన్ని తీసికొనలేదని ఆయన అన్నారు.

మోటార్ కార్లు, రిఫ్రిజిరేటర్లు వంటి దాదాపు 20 రకాల విలాసపు వస్తువులపై అమ్మకం పన్ను రేటును హెచ్చించడానికి ఆర్థిక మంత్రులందరు అంగీకరించారని. అయితే, ఈ వస్తువులలో వ్యాపారం ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి మళ్ళించడాన్ని నివారించే నిమిత్తం అయిదేళ్లగా ఈ వస్తువులపై రాష్ట్రప్రభుత్వాలు ఒకే విధమైన అమ్మకం పన్ను రేట్లను విధిస్తూ వస్తున్నవని ఆయన చెప్పారు.

ఇన్ని యేళ్ళుగా ఈ వస్తువులపై అమ్మకం పన్ను రేటు నూటికి ఏడు వంతులు వుండగా, దానిని పది వంతులవరకు ఒక విధంగా హెచ్చించడానికి ఆర్థిక మంత్రులు అంగీకరించారని ఆయన తెలిపారు.



రెండు భాగాలుగా పోతపోసిన "ప్రీస్ట్రెస్సింగ్" కాంక్రీట్ స్థంభాలను ఆఫ్రో పద్ధతి ద్వారా ఒకటిగా చేస్తున్న దృశ్యం

కొత్త పరిశోధనలో తెలుగు ఇంజనీర్ ఘన విజయం

కాంక్రీటును బలమైన ఉక్కు తిగల సహాయంతో నొక్కి వుంచడంవల్ల దాని గుణంలో చాలా అభివృద్ధివస్తుంది. ఇలా నొక్కివుంచేపద్ధతినే 'ప్రీస్ట్రెస్సింగ్' అంటారు. దీనిలో "ప్రీ టెన్షనింగ్' 'పోస్ట్‌టెన్షనింగ్' అనే రెండు రకాలు వున్నాయి.

ఈ రెండు రకాలలోని లాభనష్టాలను కొత్తగా కనుగొన్న "ఆఫ్రో" విధానం ద్వారా సమన్వయపరచి ప్రస్తుతం ఆకర్షణలో పెడుతున్నారు.

బలమైన ఉక్కు తీగలను పెద్ద పెద్ద దిమ్మల మధ్యగాలాగి వాటిని బిగువుగా వుంచుతారు. ఈ దిమ్మల మధ్య అవసరమైన ఆకారాలలో చట్రాలను పెట్టి కాంక్రీటును వాటిలో నింపి అది గట్టిపడిన తర్వాత ఉక్కు తీగలను నెమ్మది నెమ్మదిగా వదులు



శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, ట్రాన్స్ ఫార్మర్ విభాగం, విజయవాడ)



ఆఫ్రో పద్ధతి ద్వారా నిలబెట్టిన కాంక్రీట్ స్థంభం

అయితే ఈ స్థంభాలను ఉక్కు స్థంభాల వలె తేలికగా రవాణా చేయడానికి వీలువడనందువల్ల మన సాంకేతిక నిపుణులు "ఆఫ్రో" పద్ధతిలో స్థంభాలను రెండు భాగాలుగా తయారు చేసి ఉపయోగించే ప్రదేశంలో వాటిని కలిపి ఒక స్థంభంగా రూపొందిస్తున్నారు. ఇలాంటి కృషి ఇంతవరకు ఏ దేశంలోను జరుగలేదు.

"ప్రీస్ట్రెస్డ్" కాంక్రీటు స్లీపర్లను పాశ్చాత్యులు పెక్కు సంవత్సరాల నుంచి వాడుతున్నారు. ఏటా మనకు కోటి స్లీపర్లు కావలసి వున్నవి. విదేశాలనుంచి అనేక వ్యయ ప్రయాసలతో ఉక్కు స్లీపర్లను దిగుమతి చేసుకొనే బదులు దీర్ఘకాలం మన్నిక, వ్యయరహితంఅయిన ఈకాంక్రీటు స్లీపర్లను కొయ్య, ఉక్కు స్లీపర్లకు బదులు వాడడం ప్రయోజనదాయకం.

గృహ నిర్మాణంలో కూడా ప్రీస్ట్రెస్డ్ కాంక్రీటు వస్తువుల ఉపయోగం ఎంతో వుంది. ఇండ్ల నిర్మాణం త్వరితగతిని పూర్తి అవడానికి ఇవి మిక్కిలి తోడ్పడతాయి.

ఈ కాంక్రీటు వస్తువులను తయారు చేయడానికి పరికరాలన్ని మన దేశంలోనే లభ్యమవుతాయి.

బహుళ ప్రయోజన దాయకమైన ఈ ప్రీస్ట్రెస్డ్ కాంక్రీటు సాంకేతిక రంగంలో మనం ముందంజ వేస్తున్నామనడానికి ఒక దక్కని నిదర్శనం.

ఈ ఆఫ్రో పద్ధతిని డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరుగా (ట్రాన్స్‌ఫార్మర్ ఎరక్టింగ్ విభాగం) పనిచేస్తున్న శ్రీ యం. వెంకటేశ్వరరావు కనుగొన్నారు. ఆయన కృష్ణా జిల్లా వావిపాముల వాస్తవ్యుడు. హైదరాబాద్‌లో జరుగుతున్న అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో ఈ ఆఫ్రో విధానాన్ని కనుగొన్నందుకు శ్రీ వెంకటేశ్వరరావుకు ప్రథమ బహుమతి వచ్చింది.

బర్మా భూభాగంలో భారత సైనికులు

రంగూన్‌చే వార్తల ఖండన

రంగూన్, ఫిబ్రవరి 8—భారతీయ సేనలు బర్మా భూభాగంలోకి చొచ్చుకొని వచ్చిన వన్న వార్తలను బర్మా ప్రభుత్వం నిన్న ఖండించింది.

ఫిబ్రవరి 4వ తేదీన 300మంది భారతీయ సైనికులు బర్మా భూభాగంలోకి 30 మైళ్ళు చొచ్చుకొనివచ్చారని స్థానిక ఆంగ్ల దినపత్రిక "ది నేషన్" మొన్న ఒక వార్త ప్రచురించింది.

హోకాకు దక్షిణంగా 40 మైళ్ళ దూరంలో కనవచ్చిన సాయుధ సిబ్బంది భారతీయ సైనికులుకారని, వారు నాగ తిరుగుబాటుదారులని ప్రభుత్వం వివరించింది. బర్మా భూభాగంలో నాగ తిరుగుబాటుదార్లను తుడిచివేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని కూడా ఆ ప్రకటన వివరించింది.

పరిహద్దు వివాదంపై పెకింగ్‌తో చర్చలు

ప్రస్తుత పరిస్థితిలో జరపడం మన గౌరవానికి అనుగుణం కాదని శ్రీ ఎన్.జి.రంగా ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 8—

భారత భూ భాగంపై చైనా దురాక్రమణ తొలగక ముందే సరిహద్దు వివాదం విషయంలో పెకింగ్‌తో సంప్రతింపులకు సిద్ధం కావడం ఇండియా గౌరవ, ప్రతిష్ఠల పరిరక్షణకు తోడ్పడదని స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా నేడిక్కడ అన్నారు.

శ్రీ రంగా నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ సంప్రతింపులకు చైనా సూచించిన షరతులకంటే, ఆరు ఆసియన్ రాజ్యాలు చేసిన ప్రతిపాదనలు మెరుగుగా వున్నవని ప్రధాని నెహ్రూ అంటున్నారని, ఈ ప్రతిపాదనలవల్ల ఇండియా తన సొంత భూభాగం నుంచి వైదొలగ నవసరంలేదనికూడా ఆయన చెబుతున్నారని తెలియజేశారు.

తాను (అక్రమంగా) ఆక్రమించుకొన్న భూభాగంనుంచి వైదొలగే సమస్యే లేదని చైనా ప్రకటిస్తున్నదని అందువల్ల పెకింగ్‌తో సంప్రతింపులకు దిగే పరిస్థితి ఇంకా ఏర్పడలేదని శ్రీ రంగా అన్నారు.

చైనీయులు ఇంకా మన భూభాగంలోనే వుండిగా వారితో సంప్రతింపులు జరపడం వల్ల మనకు ఒనగూడే దేమిటి? అని ఆయన ప్రశ్నించారు.

కలకత్తాలో ప్రిన్స్ సిహనౌక్

కలకత్తా, ఫిబ్రవరి 8— కంబోడియా అధినేత ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్ నిన్న ఇక్కడ హుగ్లీ నదిపై సూర్యాస్తమయాన్ని తిలకించారు.

ఇండియా టీ బోర్డువారు కంబోడియా అధినేతకు వివిధ రకాల తేయాకు సమర్పించారు.

ఇండియా ప్రభుత్వం తరపున, ఒక ఆల్బాను ఆయనకు బహూకరించారు. అందులో శ్రీ సిహనౌక్ దంపతులు ఇండియా పర్యటన ఛాయా చిత్రాలు వున్నాయి.

రాత్రి ఆయన రాజభవన్‌లో వార్తా చిత్రాలు చూశారు.

ఇండియాపై చైనా దురాక్రమణ

అమెరికన్ ప్రయివేట్ పెట్టుబడులకు భంగం కలగలేదట

క్లీవ్‌లాండ్, ఫిబ్రవరి 8— చైనా దురాక్రమణవల్ల ఇండియాలో అమెరికా పెట్టుబడులకు భంగం కలుగలేదని తెలుస్తున్నది. కాకపోతే, ఇండియాలో పెట్టబడి పెట్టదానికిగల అవకాశాలను గురించి పరిశీలిస్తున్న వారి సంఖ్య ఇటీవల కొంచెంగా తగ్గింపట.

న్యూయార్క్‌లోని భారతీయ పెట్టుబడి కేంద్రం డైరెక్టర్ శ్రీ గోపాల్ మీనన్ ఈ విషయాన్ని వెల్లడించారు.

చైనా దురాక్రమణ ఇండియా ఆర్థికాభివృద్ధికి భంగంకలిగించబోగా, దానివల్ల అదిత్వరితాభివృద్ధి చెందే అవకాశం ఏర్పడిందని ఆయన అన్నారు.

ఈ యేడాది ప్రణాళికలో చేర్చిన పథకాలలో నూటికి 80 రక్షణ కృషికి కూడా అవసరమని, అందువల్ల రక్షణ కృషి ప్రణాళిక సాఫల్యానికి దోహదం చేయగలదని ఆయన చెప్పారు.

ప్రస్తుతం ఇండియాలో 30 కోట్ల డాలర్ల విలువగల అమెరికన్ ప్రయివేటు పెట్టుబడి గలదని ఆయన వెల్లడించారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8—శ్రీ వి కె. కృష్ణమూర్తిని చిత్తూరు జిల్లాలో సెకండ్ క్లాస్ మేజస్ట్రేటుగా నియమించారు.

డాక్టర్ శ్రీమతి ఎ. విగ్‌కు 30 రోజులు సెలవు మంజూరు చేశారు. సెలవు నుంచి వచ్చాక ఆమెను తిరిగి ఆరోగ్య శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమించారు.

డాక్టర్ పి. యస్. మారుతీరావుకు 14 రోజులు సెలవు మంజూరు చేశారు.

డాక్టర్ ఎం. వల్లభాచారుకు 1957 జనవరి 3 వ తేదీ నుంచి, డాక్టర్ టి. లక్ష్మణాచార్యలను 1958 మార్చి 14 వ తేదీ నుంచి, డాక్టర్ సి. రామచంద్రరావును 1958 మార్చి 14 వ తేదీ నుంచి, డాక్టర్ జి. నరసింహంను 1958 మార్చి 20 వ తేదీ నుంచి, డాక్టర్ ఎ. ఎ. అలీంను 1958 సెప్టెంబర్ 9 వ తేదీనుంచి, డాక్టర్ ఎల్. ఇంద్రశేఖర్‌ను 1958 సెప్టెంబర్ 9 వ తేదీ నుంచి, డాక్టర్ బి ఎస్. శాస్త్రిని 1958 సెప్టెంబర్ 29 వ తేదీనుంచి, డాక్టర్ పి. హృషీకేశ్‌ను 1959 ఏప్రిల్ 23 తేదీనుంచి, డాక్టర్ ఐ. ఎల్. నరసయ్యను 1959 ఏప్రిల్ 29 వ తేదీనుంచి, డాక్టర్ బి. మహాంతిని 1959 జూలై 14 వ తేదీనుంచి, డాక్టర్ డి. సుందరరావును 1959 నవంబర్ 19 వ తేదీనుంచి, డాక్టర్ పి. కృష్ణమూర్తిని 1960 మార్చి 1 వ తేదీనుంచి, డాక్టర్ ఎస్. ఎల్. సాగరిని 1960 మార్చి 8 వ తేదీ నుంచి, డాక్టర్ జి.ఎస్. ప్రకాశరావును 1961 మార్చి 9 వ తేదీనుంచి, డాక్టర్ వి. కృష్ణమూర్తిరావును 1961 మార్చి 9 వ తేదీనుంచి, డాక్టర్ ఎ నరసింహులు నాయుడును 1961 మార్చి 23 వ తేదీనుంచి, డాక్టర్ ఎస్. దేశయ్యను 1961 నవంబర్ ఒకటవ తేదీనుంచి డాక్టర్ టి. విశ్వనాథంను 1961 నవంబర్ ఒకటవ తేదీనుంచి, డాక్టర్ టి. బాహోదరదాస్, డాక్టర్ ఆర్, సామ్యూల్స్, డాక్టర్ ఎస్, ఆర్. కాచే, డాక్టర్ వి. ప్రహ్లాద్, డాక్టర్ ఎమ్, ఎస్. గోవిందరాజులను 1961 నవంబర్ ఒకటవ తేదీనుంచి, డాక్టర్ ఎ. రామమోహనరావును 1962 మార్చి 29 వ తేదీనుంచి, డాక్టర్ ఎ. తిమ్మాజీరావు డాక్టర్ యు బి. జి శర్మలను 1962 సెప్టెంబర్ 20 వ తేదీనుంచి, డాక్టర్ శ్రీమతి బి. నీతను 1961 అక్టోబర్ 31 వ తేదీనుంచి ఆరోగ్యశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లుగా నియమించారు.

డాక్టర్ ఎ. కె. ఎం. బిందుద్దీన్, డాక్టర్ మహమ్మద్ హస్ముద్దీన్ ఖాన్, డాక్టర్ ఎం. ఎ. అన్సారీ, డాక్టర్ యన్. వి. నాగభూషణం, డాక్టర్. వి. యల్. నరసింహం, డాక్టర్ సుదర్శనరావు, డాక్టర్ శ్రీమతి ఎ. విగ్స్‌లను తాత్కాలికంగా ఆరోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్స్‌గా నియమించారు.

డాక్టర్ యన్. వి. నాగభూషణంను 1963 జనవరి 6 వ తేదీ నుంచి ఆరోగ్య శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమించారు.

డాక్టర్ ఎ. తిమ్మాజిరావు సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థకు సమర్పించారు.

శ్రీ గులాంగౌస్ అన్సారికి 90 రోజులు సెలవు మంజూరు చేశారు.

(శ్రీ ఎల్. వ్యాసారావును సీనియర్ రిసెర్చి అసిస్టెంట్‌గా పెషన ఇదిలీ చేశారు.

శ్రీ ఆర్. డి. షెనోయ్‌ను ఏలూరు బదిలీ చేశారు.

శ్రీ ఎ. ఎం. ఖురేషికి 52 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ మషరుద్దీన్ అహమ్మద్‌కు 25 రోజులు సెలవు మంజూరు చేశారు.

కృష్ణా జిల్లా పరిషత్, చిలకలపూడి

చిట్ టెండరు నోటీసు నెం. 14/62-63 ది 1-2-63

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు 12-2-1963 తేదీన సాయంత్రం 4 గంటలవరకు కృష్ణా జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిచే తీసుకొనబడును. టెండరు దీపాజిట్టు రొక్కరూపముగా కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ ఖజానాలలోగాని, స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలలోగాని, కృష్ణా జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్ హెడ్డునకు జమకట్టి సదరు చలానులు ప్రతి టెండరుకు జతపర్చి టెండర్లు వేయవలెను. టెండరు షెడ్యూల్స్ 11-2-1963 తేదీన ఉదయం 10½ గంటలనుండి సాయంత్రము 5 గంటలవరకు ఆఫీసులో విక్రయించబడును. ఏ టెండరైనను, అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని, జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగార్కి పూర్తి అధికారము కలదు

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం రు.	ప్రథమ ధరావతు మొత్తము రు.	కంట్రాక్టు స్వభావం	పని పూర్తి చేయవలసిన కాలం	టెండరు షెడ్యూలు ధర రు. న.పై
1.	చిలకలపూడి జిల్లా పరిషత్ ఆవరణలో సైకిలుషెడ్డు కట్టుటకు	10,000	250	ఎల్.ఎస్.	నాలుగు నెలలు	5-10
2.	చిలకలపూడి జిల్లా పరిషత్ ఆవరణలో కారుషెడ్డు కట్టుటకు	8,000	200	ఎల్.ఎస్.	నాలుగు నెలలు	5-10
3.	గుడివాడ ట్రావెలర్స్ బంగళా ఆవరణలో అదనపు ట్రావెలర్స్ బంగళా కట్టుటకు	45,000	1,125	ఎల్.ఎస్.	ఆరు నెలలు	10-20
4.	పొడ్డపాడునుండి వల్లూరుపాలెం వరకు మెటలురోడ్డు వేయుట (మూడవసారి పిలుపు)	56,500	1,413	ఎల్.ఎస్.	ఆరు నెలలు	10-20
5.	ముదినేపల్లిలో పాత హైస్కూలు మరమ్మతు కొరకు	15,000	275	ఎల్.ఎస్.	నాలుగు నెలలు	5-10
6.	దిమ్మనపూడి విలేజి రోడ్డు మెటలు వేయుట.	5,000	125	ఎల్.ఎస్.	నాలుగు నెలలు	5-10

కృష్ణా జిల్లా పరిషత్, చిలకలపూడి. } కె. శ్రీరామమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

Printed and Published by M. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada.
Editor: Marla Venkateswara Rao.